Reg. No. 1118. త్రిదినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 23-8-43 No. 121

అధినివేశముల క్రొత్తబాధ్యత

యూరోపు జనమునకు నివాసస్థాన మొసగవలెను

క్విబెక్‌లో సమావేశము జరుగుటకు కారణము

లండను, ఆగస్టు 22:—

యూరోపును శత్రువు చేతిలోనుండి విడిపించి విముక్తి ప్రసాదించుటకు తీసికొనవలసిన చర్యలను నిర్ణయించు మిత్రమండలి సమావేశము బ్రిటిషు సామ్రాజ్యాంతర్గత అధినివేశ దేశమగు కనడాలో క్విబెక్ నగరమున కొనసాగుచున్నది. అధినివేశదేశములో సమావేశము జరుపుటకు ప్రత్యేక కారణము లేకపోలేదు.' లండను అబ్జర్వరు . ఈ కారణమును ఇట్లు వివరించెను.

"బ్రిటిషుసామ్రాజ్యములోని కనడా మొదలగుఅధినివేశ దేశముల సహాయము యూరోపుకుఇప్పుడెంతయు అవసరమైయున్నది. యూరోపులో జనసంఖ్య చాలా ఎక్కువనది. ముఖ్యంగా యూరోపు తూర్పు దక్షిణభాగములలో పట్ట పగ్గాములు లేకుండ హెచ్చిపోయెను. అధినివేశ దేశాలకు తమ దేశరక్షణకు ఉండవలసినంత జనములేరు. కాబట్టి అవి తమ జనసంఖ్యను వృద్ధి చేసికొనవలసిన అవసర మెంతయైనను ఉన్నది. కనుక జర్మను బారినుండి యూరోపు విడిపడిన తర్వాత అచ్చటి జనమునకు అధినివేశ దేశములలో శాశ్వత నివాస మేర్పరచుకొనవిచ్చుట, ఉభయ తారకముగా నుండును. అధినివేశములలోని శ్వేతజాతులు తమ తెల్లవారిని ఎక్కువమందిని చేర్చుకొన్నచో పరాయివారు తమపై ఎత్తిరాకుండ నివారించుటకు సమర్థులు కాగలరు.

మొట్టమొదట కనడా మొదలగు అధినివేశ దేశములకు తెల్లవారుపోయినది, యూరోపులోని వివిధ దేశములనుండియే. ఈవివిధ దేశములవారుయూరోపులో కొట్లాడుకొనుచుండినను, బ్రిటిషు సామ్రాజ్యములోఉండి బ్రిటను సంపర్కముగల అనిధివేశములలో ఐకమత్యము నేర్చుకొని వర్ధిల్లిరి. బ్రిటిషు సుంగగణము లలవరచుకొనుటవల్ల బాగుపడిరి. వెనుకటివలె ఇప్పుడును యూరోపులోని వివిధ దేశములనుండి ప్రజలీ అధినివేశములకు విరివిగా వచ్చుటవల్ల మంచి కలుగునే కాని చెడుకలుగదు. వివిధ దేశములనుండి వచ్చినవారైనప్పటికి బ్రిటను సాంగత్యమువల్ల భేదభావములు వీడి సంఘీభావముతో ప్రవర్తించగలరు.

జర్మనీని అణచి యూరోపుకు స్వాతంత్ర్య మిప్పించిన తర్వాత, యూరోపు దేశములకును అధినివేశములకును ఈ విషయమున ఒడంబడిక కుదుర్చుటకు గాను బ్రిటను మధ్యవర్తిత్వము చేయవలసియుండును."

చైనా విదేశాంగమంత్రి రాక

జపానుపై యుద్ధం సాగించుటగూర్చి సంభాషణలు

క్విబెక్, ఆగస్టు 22:—

జర్మనీపై యుద్ధము సాగించు కార్యక్రమమును గురించి క్విబెక్ సమావేశంలో ఇంతవరకు దీర్ఘమగు చర్చలు జరిగెను. జపానును ఓడించుటకు ఎట్టి కార్యక్రమ మవలంబించవలెనను విషయమై ఇప్పుడు ముఖ్యముగా చర్చలు జరుగుచున్నవని రూజ్వెల్టుగారి కార్యదర్శి ఎర్లీగారు చెప్పిరి

చైనా విదేశాంగ మంత్రిరాక

నేటిదినం ఇచ్చటకు చైనా విదేశాంగ మంత్రి సూంగుగారువచ్చిరి. జపాను విషయము చర్చకు వచ్చుటవల్లనే, సూంగుగారు చర్చిలు - రూజ్వెల్టు సమావేశములో పాల్గొనుటకై క్విబెకు వచ్చియుందురు. వారి కార్యదర్శులు వారి వెంటనే యున్నారు. కనడా ప్రధాని మెకెన్జీ కింగుగారు వారిని సన్మానించి ప్రభుత్వభవనమునకు తీసికొని పోయిరి.

స్టిమ్సను నాక్స్‌గార్ల రాక

అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధశాఖామాత్యులగు హెన్రీ స్టిమ్సను గారు క్విబెకు దయచేసిరి. నౌకాదళశాఖా మాత్యులగు నాక్స్‌గారు రేపటికిరానున్నను. స్టిమ్సనుగారు చర్చిలు రూజ్వెల్టుగార్లతో అప్పుడే సంభాషణలు ప్రారంభించిరి. ఎడతెగని ఈ సంభాషణలనుండి ఒకగంట తీరిక చేసికొనివచ్చి రూజ్వెల్టుగారు ఫలాహారమునుచేసిరి. ఒటావానగరంలో తాముచేయనున్న ఉపన్యాసమును కొంతివరకు వ్రాసికొనిరి.

అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రి హల్ గారు బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు విదేశాంగ కార్యాలయ కార్యదర్శి జేమ్సుడిగారు కౌన్సిల్ హాల్ గారి రాజకీయ సలహాదారు, వీరుకూడ హాజరై చర్చలకు తోడ్పడిరి. చర్చిలుగారు ఆదివారం ఉదయము మధ్యాహ్నం విధివిరామము లేకుండ వ్యవహారములో నిమగ్నులై యుండిరని ఒక బ్రిటిషు ప్రముఖుడు చెప్పెను.

నిన్నరాత్రి రేడియోద్వారా ఉపన్యాసము చేసిన తర్వాత కనడా ప్రధాని కింగుగారు చర్చిలుగారితో తెల్లవారుజాము రెండుగంటలవరకు మాట్లాడిరి.

బ్రిటనుకు కొన్నివేల అమెరికనుసేన

లండను, ఆగస్టు 23:—

కొన్నివేల అమెరికనుసేన అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి బ్రిటను వచ్చిచేరినది. వచ్చినవారిలో కొందరు విమానదళమునకు చెందినవారుకూడ కలరు.

స్వీడెను తన తాటస్థ్యం కాపాడుకొనును

విదేశాంగమంత్రి ప్రకటన

స్టాకుహోము, ఆగస్టు 22:—

కౌరల్ స్కోనాలో యీదినం ప్రసంగిస్తూ స్వీడిష్ విదేశాంగమంత్రి యంక్రిస్టియన్ గుంతర్ గారిట్లు చెప్పిరి.

ఇప్పటియుద్ధపరిస్థితిబట్టి ఆలోచిస్తే మనము దేశరక్షణ నిమిత్తమై చేసినసన్నాహాలను ఏమాత్రం తగ్గించకుండా యుంచవలసియున్నవి. ఆశజూపిగాని బెదరింపుతోగాని మనదేశాన్ని ఎవరూ యుద్ధంలో దింపకుండునట్లు చూచుటకు మనము ధృఢమనస్కులమైనాము. ఈలాగే మనదేశం నాలుగేండ్లుగా తాటస్థ్యం కాపాడుకొనెను. మనదేశముమీద ఎవరు దెబ్బతీస్తారో లేదా మనదేశాన్ని నిర్బంధముగా యుద్ధంలో దింపుతారో అట్టివారు మనకు శత్రువులు. వెనుకటిలాగానే యీకమీదటకూడా తటస్థంగా నుండుటే మనదేశంయొక్క ఆశయమై యున్నది.

ఆస్ట్రేలియా ఎన్నికలు

కార్మికపక్షానికి మెజారిటీ

మెల్బోర్ను, ఆగస్టు 22:—

ఆస్ట్రేలియా ఎన్నికలలో యిప్పటివరకు అందిన ఫలితాలబట్టి కార్మిక పక్షానికి (ప్రభుత్వపక్షం) ప్రతినిధుల సభలో దాదాపు రెండింతల మెజారిటీయుండును. సెనేటులో ఖాళీ అయిన పూర్తిగా 19 స్థానాలు కార్మికపక్షంవారు బడసిరి.

యుద్ధంవల్ల ఉపద్రవముగా యుండే యీ సమయమున ఆస్ట్రేలియా పాలకవర్గముయొక్క విధానము ప్రజలు అనుమతించుచున్నారని యీ ఎన్నికల ఫలితాలు నిరూపించెనని ప్రధాని కర్టిన్‌గారు సంప్రదింపులో దెలిపిరి.

పార్టీ బలాబలాలు

ఆస్ట్రేలియాలో ఆయా పార్టీల బలాబలాలు బహుశా యీ రీతిగా నుండును. కార్మికపక్షం 48 యునైటెడు ఆస్ట్రేలియా పార్టీ 16 కంట్రీ పార్టీ 8 స్వతంత్రులు 2

ప్రతిపక్ష నాయకులలో ముఖ్యులైన ఫాడెన్ విలియంహారిస్ హ్యూస్‌గార్లు తమ స్థానాలు నిలుపుకో గలరని యింకా నిర్ధారణలేదు. ఆర్. జి. మెంజిస్‌గారు మాత్రం తక్కువ మెజారిటీతో ఎన్నికోబడిరి.

సెలిబెస్‌పై దాడి

నిక్కెల్ గనిమీద బాంబులు

లండను, ఆగస్టు 22:—

లిబరేటరు విమానాలు నిన్నటిరోజున నూతనముగా సెలిబెస్‌మీదికి వెళ్లి అక్కడ వెళ్లగా అనచోటయుండే నిక్కెల్‌గనిపై బాంబులు వేసెను. ఇక్కడ ఉత్పత్తి అయ్యే నిక్కెలు నంతటిని జపానువారు యుద్ధానికి పూర్వం కొనుచుండిరి. 1941 సంవత్సరంలో యీ జిల్లాయందు 60000 టన్నుల నిక్కెలు ఉత్పత్తి అయ్యెను.

చైనాకు అధికసహాయం

రూజ్వెల్టుగారి మొదటిచర్య

స్ట్రాటిమెయిర్ గారి నియామకము

న్యూఢిల్లీ, ఆగస్టు 23:—

ఆసియాఖండములో జపానుతో యుద్ధము సాగించు అంశమునుగూర్చి ఎక్కువశ్రద్ధ వహించగలము, చైనాకు ఎక్కువసహాయము చేయగలము అని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులు రూజ్వెల్టుగారు వాగ్దానముచేసియుండిరి. ఆ వాగ్దానము యొక్క ఫలితము అప్పుడే గోచరమగుచున్నది. చైనా - ఇండియా బర్మారంగమునకు సేనాధిపతియగు స్టిల్వెల్ గారికి, మేజర్ జనరల్ జార్జి స్ట్రాటిమెయిర్‌గారు వైమానిక విషయములలో సలహాదారులుగా నియమితులైనట్లు ప్రకటన వెలువడినది. స్ట్రాటిమెయిర్‌గారు సమర్థులు అనుభవశాలులు.

ఇటలీపై దండయాత్ర-

సాధకబాధకముల పరిశీలన

ఇటలీదండయాత్రలోని సాధకబాధకాలు, దీనితోపాటు ఏకకాలమందే ఫ్రాన్సుమీద దండయాత్ర సాగించుటవలన కలుగు లాభాలను వివరిస్తు పి. యం. అనే న్యూయార్కుపత్రికలో ప్రచురింపబడినవ్యాసం ఈ దిగువ ప్రకటింపబడినది.

ఇటలీమీదగాని, ఇటలీ, ఫ్రాన్సులమీద ఏకకాలమందుగాని దండయాత్ర సాగించుటయే మన భవిష్యత్కార్యక్రమమై యున్నది. ఇటలీమీదకు దండయాత్ర కేవలం సిసిలీనుంచి మాత్రమే సాగించబడదని కొందరు అంటున్నారు. ఇటలీకి కొలదిమైళ్ల దూరంలోనే చాలా పెద్ద మిత్రసేన చేర్చబడియున్నమాట నిజమే. ఈదగ్గరిరోడమీదుగా దండయాత్ర సాగించడం యుద్ధ వ్యూహానికి అనుకూలంగాలేదు. ఇటలీ దక్షిణాగ్ర భాగంలో మిత్రసేనలు అడుగుపెట్టి ప్రవేశించినతోడనే, మిత్రసేనలు పర్వతమయమైన ప్రదేశాలగుండా ఉత్తరంగా నడకసాగించాలి. ఇప్పుడు నాజీ జర్మనులు ఇందుకు ప్రతిక్రియగా ఏమేమి తంత్రములు ఆలోచిస్తున్నారో అదికూడా గ్రహించాలి. రూజ్‌వెల్టున్నూ, చర్చిలున్నూ అమెరికాలో క్విబెక్కునగరంలో చేసెడి నిర్ణయములను బట్టి ఆదండయాత్ర జరుగవలసియున్నది.

ఇటలీని వశపరచుకోవాలంటే -

ఇటలీని వశపరచుకోవాలంటే, సర్దీగ్నా ఇటలీ మధ్యభాగంలోనికి మిత్రసేనలు ప్రవేశించి ఉత్తరార్ధ భాగమునకు దక్షిణార్ధ భాగమునకు సంబంధంలేకుండా విడగొట్టాలి. ఆ విధంగా చేస్తే దక్షిణార్ధ భాగంలోనికి జర్మనులు ఉత్తరార్ధ భాగంనుంచి యికరాజాలరు.

అందుకొరకై ఇటలీలోని, టారాంటో, బ్రిండిసి అనురేవులమీదకు మిత్రవిమానాలున్నూ మిత్రమండలి యుద్ధనావలున్నూ దాడివెడలి ఆక్రమించాలి. ఆ రెండు రేవులలోను ఇటలీయొక్క యుద్ధనావలు చేర్చబడియున్నవి. అవి అక్కడే ఉండి కదలుటకు వీలులేకుండా చలనరహితంగా చేయబడిఉన్నాయి. అందువల్లనే మిత్రమండలినావలు నేడు నిరాఘాటంగా మధ్యధరా సముద్రంలో తిరుగుతూ సేనలను చేర్చుచున్నవి. ఇటలీకి మధ్యస్థంగా ఉన్న నేపిల్స్‌వంటి ఒక పెద్ద రేవుపట్టణమును ఆక్రమించుకొనడం మంచిది. అది కొంచెం పెద్దఎత్తుగా చేయవలసినపని. నేపిల్సును ఆక్రమిస్తే ఉత్తరాఫ్రికానుండి సరాసరి ఇటలీ మధ్యభాగంలోకి సేనలను యుద్ధసామగ్రులను మిత్రమండలి దింపగలదు. నేపిల్సునగరాన్ని ఆక్రమించినట్లయితే, ఇటలీపశ్చిమతోప్తావెంట ఇటలీ దక్షిణప్రాంతానికి పోయే రైలుమార్గములును రస్తాలును కూడా మిత్రమండలికి వశం కాగలవు. ఇటలీ తూర్పుతోప్తా వెంట పోయే రైలుమార్గములు ఎక్కువ పెద్దవైనవికావు. ఆ రైలుమార్గములను అనేక చోట్ల సులభంగా ఆకాశగోడుగులతో సైనికులను దింపి భేదించి ఆరికట్టవచ్చును.

జర్మనీకి ప్రమాదం ఇంతమాత్రం చేతరాదు

ఇటలీపై దండెత్తి ఆక్రమించినంత మాత్రాన జర్మనీకి భయంలేదు. ఇటలీగుండా జర్మనీలోనికి రహదారిలేదు. ఇటలీ ఉత్తర సరిహద్దులో మహోన్నతములైన ఆల్ప్సు పర్వతాలు కలవు. ఆపర్వతాలగుండా బ్రెన్నరుకనుమ తప్ప మరొకమార్గంలేదు.

ఫ్రాన్సుమీదకూడా దండయాత్ర

మరొకదండయాత్ర వ్యూహంకూడాఉంది. ఇటలీ ఉత్తరప్రాంతంలోను ఫ్రాన్సు దక్షిణకోస్తాలోను ఏకకాలమందే మిత్రసేనలను దింపాలి. పైజెప్పిన ప్రథమప్రకరణం అయిన తర్వాతనే యీకార్యక్రమం జరుగవచ్చును సార్డీనియా దీవిలోను కార్సికా దీవిలోను శత్రువులకు విమానాలు యుద్ధనావలుకలవు. వాటిని నాశనంచేసినతర్వాతనే యీ దండయాత్ర సాగుతుంది. ఆరెండుదీవులలోను గల శత్రుబలాన్ని నాశనంచేస్తే మిత్రనావలు చాలావిశాలమైన సముద్రప్రాంతంలో విచ్చలవిడిగా తిరుగగలవు.

ఫ్రాన్సుదక్షిణభాగంలో దిగడం ఎట్లా?

సిసిలీలోను ఉత్తరాఫ్రికాలో మిత్రసేనలు ఏవిధంగా ఒక్కసారిగా అనేక సముద్రతీర ప్రదేశాలలో దిగెనో అదే విధంగా ఫ్రాన్సు దక్షిణభాగంలోకూడా దిగవలెను. మార్సెల్సు, టూలాను మొదలగు రేవులలో ఒక్కసారిగా మిత్రసేనలు దిగవలెను. ఇతరచోట్లమాత్రము మిత్రవిమానాలు చెబ్బకొట్టుతూ బెదరిస్తు ఉండాలి.

ఆరేవులలో దిగగానే, దక్షిణఫ్రాన్సుకు ఇటలీకి మధ్యనున్న రైలుమార్గములను ఛేదించాలి. అవిధంగాచేస్తే జర్మనుసేనలు ఇటలీకి రావడానికి బ్రెన్నరు కనుమమీదుగ ఉన్న విమానమార్గం తప్ప మరొకమార్గం ఉండదు. మధ్యధరాసముద్రంలో ప్రాంచికోస్తాను మిత్రసేనలు ఆక్రమిస్తే హిట్లరు వశమైన అయిరోపాఖండ గర్భంలోకి ప్రవేశించినట్లే.

కలకత్తాలో క్షుద్బాధితులు

సహాయనిధి విరాళాలకై విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 22:—

కలకత్తాలో ఆకలిబాధచే కృశించుచున్న జనులు 16 మంది నేడు కలకత్తా ఆస్పత్రులలో చేర్చబడిరి.

ఈవారంలో కలకత్తాలోని బెహాలా ఏ. ఆర్. పి. ఎమర్జన్సీ ఆస్పత్రిలో చేర్చబడిన 11 మంది క్షుద్బాధితులు నేడు మరణించిరి.

బెంగాలు ప్రజాసహాయ నిధి

బెంగాలు ప్రజాసహాయనిధికి ఇంతవరకు రూ. 6,57,000 వసూలైనవని డా॥ బి. సి. రాయిగారు పత్రికావ్రతినిధులతో చెప్పిరి. ఈ సహాయనిధికి ప్రెసిడెంటు సర్ సదరీదాస్ గోయింకాగారు. కలకత్తానగరంలోని విరాళముల వసూలు సంతృప్తికరంగా లేదని రాయిగారు అన్నారు. ప్రజలకు విరివిగా అన్నదానముచేయుటకై ధర్మదాతలు పూనుకొని సత్రమును వేయించవలెను. ఈకమిటీ అట్టి అన్నదానం చేయబూనుకొన్నది గనుక ఈకమిటీకి కావలసిన ఆహారసామగ్రులను గవర్నమెంటువారు సప్లయి చేయవలెను.

తా॥ సెప్టెంబరు మాసారంభమునుండియు, ఈ కమిటీవారు కలకత్తాలో 28,000 మందికి చౌకగా బియ్యమును అమ్మించి సహాయము చేసెదరని సర్ బదరీదాస్ గోయింకాగారు చెప్పిరి.

ఈ కమిటీవారు కలకత్తాలో చౌకగా భోజనం పెట్టునట్టి 11 భోజనశాలలను ఏర్పాటుచేసిరి. ఇంకను మరికొన్ని కేంద్రములలో ఇట్టి భోజన మందిరములను ఏర్పాటుచేసెదరు. బెంగాలు రాష్ట్రములోని ఇతర ప్రాంతములలో కూడా ప్రజాసహాయ సౌకర్యములను యీ కమిటీ చేయబూనుకొనియున్నది.

సర్ గంగారాంగారి మనుమని ఔదార్యం

లాహోరు, ఆగస్టు 22:—

బెంగాలు రాష్ట్రమందు క్షామపరిస్థితులున్నంతకాలమున్నూ, క్షుద్బాధా పీడితులైన 100 మంది నిరన్నదానం చేయుటకు తాను పూనుకొన్నానని బెంగాలు క్షామ నివారణ సహాయకమిటీ ప్రెసిడెంటగు డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారికి లాహోరులోని గొప్ప వర్తక శాఖామణులగు శిరిరాంగారు తెలియజేసిరి. వీరు కీర్తిశేషులైన సర్ గంగారాంగారి మనుమలు.

14 సం॥ వయస్సున బి. ఏ. పాసైన బాలిక

కలకత్తా, ఆగస్టు 22:—

బెంగాలులో త్రిపురా సంస్థానంలో కాన్సెలు జే. యం. ఘోషుగారు చీఫ్ మెడికలుఆఫీసరుగా ఉన్నారు. వీరికుమార్తెయగు మిస్ వాణీఘోష్ అనుబాలిక 4 సం॥ల క్రిందట 10 సం॥ 7 మాసములవయస్సులో ఉండగా మెట్రిక్యులేషను పరీక్షలో ఫస్టు తరగతియందు ఉత్తీర్ణురాలైంది. ఇంక చిన్న వయస్సులో ఆపరీక్ష ప్యాసయిన వారింత వరకు లేదు.

స్వయంగా ఇంటికద్దనే చదివి (కాలేజీలో చదువకుండానే) కలకత్తా విశ్వవిద్యాలయములో బి. ఏ. పరీక్షలో ఉత్తీర్ణురాలైనది. ఇప్పుడామె వయస్సు 14 సం॥ 7 మాసములు మాత్రమే.

కనడా అమెరికా సం॥ రాష్ట్రముల సహకారము

వాషింగుటను, ఆగస్టు 20:—

అమెరికా సంయుక్త రాష్ట్రములు అరువుకపులు పద్ధతిమీద కనడాకు సరకులు పంపుటలోను, కనడా అమెరికా సంయుక్త రాష్ట్రములు పరస్పరము సహాయము చేయుటకు కుదుర్చుకొన్న ఒడంబడికను అమలుపరచుటలోను ఏర్పడిన సమస్యలను విచారించుటకు రూజ్‌వెల్టు కింగుగార్లు సమష్టిగా ఒక కమిటీని నియమించిరి.

స్లోవక్ కార్మికులకు హెచ్చరిక

జర్మనులకుగాను ఫాక్టరీలలో పనిచేయుటమాని బయట వెళ్లిపోనియెడల బాంబులకు గురికావలసియుండునని సోవక్ కార్మికులకు కొకహెచ్చరికను బి. బి. సి. యీవాళ తెలిపినది.

అజీర్ణ వ్యాధులందు ఆహారము

జఠరము సరియైనస్థితిలో లేకపోయినను దానిని నీరసపెట్టకూడదు.

ఘనరూపమైన, చాల ద్రవరూపమైన ఆహారములు, నొప్పిని, అసౌఖ్యమును కలిగించునప్పటికి శరీరమును పోషించవలెను.

వాచిన జీర్ణకోశపు లోపలిభాగము నుపశాంతిజేయుతు శరీరమునకు కావలసిన పోషణ సంతయు నివ్వగల ఆహారమును కనుగొనుట ఒక పెద్ద సమస్య. డాక్టర్లును, నర్సులును హార్లిక్సు ఇట్టి ఆహారమని ఒప్పుకొందురు. హార్లిక్సు జీర్ణకోశమునకు మిక్కిలి శ్రమ నివ్వక, బలనిర్మాణమునకు వలయు ప్రధానమైన పదార్థములన్నిటిని నీరసించినశరీరమునకు ఇచ్చును. ప్రతి గ్లాసెడు హార్లిక్సుతో స్వస్థత వేగిరముగా నగును; క్రొత్త బలమును, శక్తియు రక్తనాళములలోనికి ప్రవహించును. హార్లిక్సు రుచ్యమైన పరిపూర్ణమైన ఆహారము.

అతి కఠినమగు అజీర్ణవ్యాధులందు హార్లిక్సు అమోఘముగా పనిచేసెను. మీ మామూలు స్టోర్సులో గాని, కెమిస్టువద్ద గాని నేడే హార్లిక్సును గూర్చి అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను వేగిరించును.

No. 4142

ఇటలీప్రజలలో అశాంతి

శాంతికై పరితపిస్తున్నారు

బడాగ్లియో ప్రభుత్వం జనరంజకంగ లేదు

జ్యూరిక్కు, ఆగస్టు 21:—

ఇటలీ సరిహద్దులనుండి ఒకవిలేఖరి స్విజర్లాండులోని పత్రికకు యీ క్రిందిరీతిగా వ్రాయుచున్నాడు:—

ఇటలీలో బడోగ్లియో ప్రభుత్వం జనరంజకంగా లేదు. ఇటలీలో చాలా నగరములందలి జనులు ఆ పట్టణములను ఖాళీచేసి పోవుచున్నారు. ఏ నగరవాసులెక్కడికి పోయినారో తెలియదు. ఆయా నగరములలోని ప్రముఖులు చెల్లా చెదరుగా అనేక ప్రాంతాలకు వెళ్లిపోయి వందురువల్ల యీ ప్రజాప్రముఖులందరును బడోగ్లియోను ధిక్కరించుటకు ఒక ప్రతిమూల పక్షముగా చేరి పనిచేయుటకు అవకాశమేర్పడుటలేదు. సోషలిస్టులున్నూ, కమ్యూనిస్టులున్నూ సమావేశమై కొంత ప్రచారం చేస్తున్నారు. కాని, ప్రజలు ఎవరి ఆత్మరక్షణ వ్యవహారాలలో వారు నిమగ్నులై యుండుటవల్ల యీ ప్రచారంలో ఎక్కువగా పాల్గొనుట లేదు.

దేశమంతయును నానా భీభత్సంగా ఉంది. ప్రజలు చెల్లాచెదరై యున్నారు. కాని, ప్రజలందరున్నూ యీ యుద్ధ సంక్షోభమును భరించలేక ఏకమైనాసరే, యుద్ధం సమాప్తమై శాంతిస్థాపన కలవలెనని కేకలుపెడుచున్నారు. కాని ఏమీ చేయలేకుండా ఉన్నారు. జర్మను సేనలుమాత్రము అంతకంతకు యెక్కువగా పోనదీతీరమునకు చేరుచున్నవి. అచట జర్మనుసేనలు తమ రుద్రశ్రేణులను నిర్మించుచున్నది. ఈ సమయంలోనే, మిత్రసేనలు ఇటలీ దక్షిణ ప్రాంతముమీదకు దండెత్తుటకు సిద్ధంగా సర్వసన్నాహములను పూర్తిచేయుచున్నవి.

గా విఫలమైనట్లే అనవచ్చు. వీరి ఉత్తర ప్రత్యుత్తరాలలో డాన్ జోన్, ఫ్రాంకో పరస్పరమూ స్పెయిను దేశాంగ, విదేశాంగ రాజకీయాల్లో వారి వారి అసమర్థతనుగూర్చి దూషించుకున్నారట. స్పెయిన్ వ్యవహార ధోరణి రాచరిక అభిమానులకు చాలా విప్పరూహ కలిగించింది. ఫ్రాన్సు ముఖరత్వంవల్ల స్పెయినులో మితవాద పరిపాలన జరిగే ఆశలు క్రమేణా అస్తమిస్తున్నవని వారంటున్నారు.

సమావేశం సౌమ్యంగ జరిగింది

మాడ్రిడ్, ఆగస్టు 21:—

స్పెయిన్‌లో బ్రిటిషురాయబారి సర్ శామ్యూల్ హోర్ కొరూనాలో జనరల్ ఫ్రాంకోనుచూచి స్పెషల్ స్పెయిన్ విమానంలో ఇవాళ మాడ్రిడ్ చేరుకున్నాడు. సమావేశం అతి సౌమ్యంగా జరిగిందని నిప్పాడు.

పాడైనప్రదేశముల పునర్నిర్మాణం

రష్యాలో గొప్ప కార్యక్రమము అమలుజరుగుచున్నది

మాస్కో, ఆగస్టు 22:—

జర్మనులను వెళ్లగొట్టి తిరిగి తమవారు ఆక్రమించిన రష్యాభాగములను పునర్నిర్మించుటకు ఒకకార్యక్రమమును రష్యాప్రభుత్వము అమలుజరుపుచున్నది. అందుకుగాను క్రొత్తఉత్తరువులను కొన్నిటిని జారీచేసెను. శాలిసను స్మాలెన్స్కు ఓరెలు కుర్స్కు వరోనెజు స్టాలిన్‌గ్రాడు రాష్ట్రాలు టూలా క్రాస్నోడారు ప్రదేశములకు ఈ ఉత్తరువులు వర్తించును.

ఉత్తరువులప్రకారం ఈ ప్రదేశములకు రష్యాలోని ఇతరప్రాంతములు, వ్యవసాయయంత్రములను పంపును. జర్మనులచేతబడకుండ కాపాడిన ఎడ్లను ఇచ్చటికి త్రోలెదరు. ప్రజలు నివసించు నిమిత్తం తిరిగి ఇళ్లు కట్టుటకు, పనులుజరుగుచున్నవి.

విద్యగరపుటకు పాఠశాలలు

మిలిటరీ పాఠశాలలను స్థాపింతురు, ఈ ప్రదేశములలో పిల్లలకు ఏడేళ్లలోగా విద్యనేర్పుట కక్కడ ఏర్పాటుండును. యుద్ధము మూలంగా విద్యావిధానము తారుమారై విద్యాహీనుల సంఖ్య పెరుగు దుస్థితిరప్పాకు సంభవించదు. ఈ పాఠశాలలకు సుపోరోవు మిలిటరీ స్కూళ్ళు అని పేరు.

ముందుకువచ్చు శత్రువుకు ఏమియు చిక్కకుండ సర్వనాశనమొనర్చి పోవియటు సేన యుద్ధ ప్రారంభదశలో తిరోగమనము సాగించెను. ఇప్పుడు తద్విరుద్ధమగు పునర్నిర్మాణ కార్యమునకు పూనుకొనుచున్నది.

స్ట్రాటిమెయిర్ గారి నియామకము

న్యూఢిల్లీ, ఆగస్టు 23:—

ఆసియాఖండములో జపానుతో యుద్ధము సాగించు అంశమునుగూర్చి ఎక్కువశ్రద్ధ వహించగలము, చైనాకు ఎక్కువసహాయము చేయగలము అని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులు రూజ్వెల్టుగారు వాగ్దానముచేసియుండిరి. ఆ వాగ్దానము యొక్క ఫలితము అప్పుడే గోచరమగుచున్నది. చైనా - ఇండియా బర్మారంగమునకు సేనాధిపతియగు స్టిల్వెల్ గారికి, మేజర్ జనరల్ జార్జి స్ట్రాటిమెయిర్‌గారు వైమానిక విషయములలో సలహాదారులుగా నియమితులైనట్లు ప్రకటన వెలువడినది. స్ట్రాటిమెయిర్‌గారు సమర్థులు అనుభవశాలులు.

EDUCATIONAL

పశ్చిమ గోదావరి, భీమవరంలోని జే. జి. ఎం. ఎం. స్కూలుకు, అర్హత కలిగిన యిన్‌స్ట్రక్టరు కావలెను. డ్రాయింగు, డ్రిల్లు రెండు కలిసియుండిన మంచిది. యోగ్యతనుబట్టి జీతము యివ్వబడును. వివరములతో దరఖాస్తులు యీనెల 31 వ తేదీలోగా దిగువవారికి పంపుకొనుడు.

జూపూడి కేశవరావు, మేనేజరు.

అమ్మకము

ఒక రైసు మిల్లు తూర్పుగోదావరి జిల్లా తునిలో వున్నది. ఇందులో 14 హార్స్‌పవరు మార్షల్స్ పోర్టబుల్ స్టీము యింజను, 2 షెల్లర్లు, 3 హల్లర్లు, ఎలివేటర్లు వగైరా మెషినరీ అంతయున్ను వున్నవి. ఈ మిల్లు బిల్డింగుతోసహా స్థలముకొరకుండా వక్క మాసములోపలనే అమ్మబడును. కొద్ది కాలము మాత్రమే పనిచేసినది. వలయువారు వెంటనే వచ్చి చూచుకొనవలెను.

గుల్బాజీ కేసరిమల్, తుని.

డిక్రీల ఏలము

లిక్విడేషనులో నున్న స్టాండర్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాలూకా చిత్తూరు బ్రాంచి, మద్రాసుఆఫీసుల డిక్రీల 1943 సం॥ ఆగస్టు 28 వ తేదీ శనివార సాయంత్రం 4 గం॥లకు చిత్తూరు, 34/8 గురవప్పనాయుడువీధియందును 1943 సం॥ ఆగస్టు 31 తేదీ మంగళవారం సాయంత్ర 5-30 గం॥లకు మద్రాసు జి.టి. నెం 5, తంబుచెట్టివీధియందును, ఆఫీషియల్ లిక్విడేటరుగారిచే ఏలములో అమ్మబడును. ఇతర వివరములకు, ఆఫీషియల్ లిక్విడేటరు, 5 తంబుచెట్టివీధి, మద్రాసునకు వ్రాసి తెలిసికొనుడు.

తపనాషి (క్వినోఫేజి)

అనేకమంది సివిల్ సర్జనులచేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను నెత్తురు పరీక్ష చేయబడినతరువాత అన్నిరకముల మలేరియా జ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.

శర్మన్ మెడికల్ హౌస్, లూధియానా
SHARMAN MEDICAL HOUSE, LUDHIANA. (Pb.)

బర్మీస్ నిఘంటువు కావలెను

జడ్సన్స్ బర్మీస్-ఇంగ్లీషు నిఘంటువు ఒకటి, టన్‌నైన్స్ ఇంగ్లీషు-బర్మీస్ నిఘంటువు ఒకటి వెంటనే కావలెను. మంచిస్థితిలో వున్నచో ఒక్కొక్క ప్రతికి రూ 50/-లు గూడ యివ్వబడును. వివరములకు బాక్సు నెం. 957, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

నోటీసు

రవాణాలు ఏర్పాటు చేయుటలో రైల్వేలకు తోడ్పడుటకుగాను, మద్రాసు బయటనుంచి, అమ్మకానికిగాని స్వంతముపయోగానికిగాని రైల్వేద్వారా వంటచెరకును తెప్పించుకొనువారు యీదిగువ వివరాలను 28-8-43 తేదీలోపుగా, మద్రాసు కలెక్టరుగారికి తెలియజేయవలసియున్నది.

(1) పేరు, విలాసము.

(2) ఆగస్టునెలలో తాను తెప్పించుకొన్న వాగెన్ల మొత్తము.

(3) ప్రస్తుతము కాంట్రాక్టుల ప్రకారం, సెప్టెంబరుమాసంలో అతనికి చేరవలసిన వాగన్ల మొత్తము.

(4) వాగనులు లోడింగు చేయబడు స్టేషనుల పేర్లు. ప్రతి స్టేషనులో యెన్ని వాగనులు లోడింగు చేయబడునది. ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, ఎస్. ఐ. రైల్వే. విడివిడిగా తెలుపవలెను.

(5) తర్వాత నెలకు, ప్రతి నెలా 15-వ తేదీన, యిట్టి స్టేట్‌మెంటు పంపుకోవలెను.

(6) కలెక్టరుగారు కోరుచో, పదరు స్టేటుమెంటులను బలపర్చు కాంట్రాక్టులను కూడా పంపుకొనవలెను.

(7) ఈ స్టేటుమెంటులను పంపనిచో, తాము వాగనులకుగాను రైల్వే అధికారులపై పెట్టుకొనిన అప్లికేషనులు నిరాకరింపబడును.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, అభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులాల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు ఛాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

ప్రకటన

రేపు శ్రీ జయంతి యగుటచే, ఆంధ్రపత్రికా కార్యాలయమునకు సెలవు. అయినను ఆంధ్రపత్రిక అనుబంధము ప్రకటింపబడును.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ నవమి
1943 సం॥ ఆగస్టు 24 మంగళవారం
మం॥ న మ 3-14 రోహి ఉ 12-24
వర్జ్యం సా 6-21 ల 8-8 కు. వైష్ణవ శ్రీ కృష్ణజయంతి.
బ॥ దశమి ఆగస్టు 25 బుధవారం
బు॥ ద పా 4-8 మృగ సు 1-54 వర్జ్య రా 10-59 ల 12-46 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ అష్టమి
సోమవారము

బెంగాలు దుస్థితి

కుబేరు డంతటివాడు చెలికాడై నప్పటికీ పరమేశ్వరుడికి భిక్షాపాత్ర తప్పలేదు. రమారమి రెండువందలేండ్లు బ్రిటిషువారి ధర్మకర్తృత్వం కింద సంతతాభ్యుదయం చెందినా భారతదేశం అన్నవస్త్రాలకు అలమటిస్తూనే వుంది. బ్రిటిషు పాలకులు హిందూదేశంలో రైళ్లు వేశారు. రాకపోకలు వృద్ధిచేశారు. కాలవలు త్రవ్వించారు. గనులు కనిపెట్టారు. వసతి బంధించారు. సంతెనలు నిర్మించారు. పట్టణాలు పెంపుజేశారు. పరిశ్రమలు స్థాపించారు. ఒక్క గడ్డిపోచ మొలిచే తావులో రెండు గడ్డిపోచలు శతెత్తేట్టు చేశారు. అంధకారంలో పడివున్న భారతీయులను, అజ్ఞానంలో మునిగి వున్న భారతీయులను, అనాగరకులైన భారతప్రజలను, వెలుగున కీడ్చి, జ్ఞాన ముపదేశించి, నాగరకతను ప్రసాదించారు. బ్రిటిషు పరిపాలనను భారతీయులు అమూల్య వరప్రసాదంగా పరిగణించాలి. వుగ్గుబాలతో ప్రతిభారతీయుడికీ నేర్పిన పాఠమిది. ఎమెర్సన్ మొదలుగాని బ్రిటిషు రాజ్యాంగవేత్తలు తాము ఎలుగెత్తి నేడు ప్రపంచానికి వినిపించే పాట యిది.

ఇంచుమించు రెండు శతాబ్దాలు అవిచ్ఛిన్నంగా, నిరంతరాయంగా పరిపాలనను నిర్వహించిన పిమ్మట భారతదేశానే డెట్టిస్థితిలో వున్నదో ఒక్క బెంగాలు పరిస్థితిని అవలోకిస్తే చాలు. బెంగాలుకు ముఖ్యపట్టణమైన కలకత్తానగర వీధుల్లో అహోరాత్రాలు ప్రదర్శించబడే విషాదాంతాలను — విషాదాంతాలేమి, ఆద్యంతాలు న్నూ ఏషాదభరితాలే — వింటున్న మాత్రాన్నే గుండె లవిసిపోతున్నవే, ప్రత్యక్షంగా వీక్షించిన వారి స్థితి ఎట్లా వుంటుందో వూహించుకోవలసిందే! గత సంగళవారంనాడు కలకత్తా పురవీధుల్లో నిత్యోపవాసభేదాని కోర్వలేక తూలిపడిపోయిన 81 మంది మానవాకారాలను చికిత్సనై ఆస్పత్రుల్లో చేర్చారు. ఆ మరసటిరోజున 91 మందికి చికిత్స చేయవలసి వచ్చింది. ఆ మరణాల సంఖ్యలు కూడా చేర్తే మూడు రోజులకూ మొత్తం 212 మంది నిరాహారులు ఆస్పత్రుల పాలైనారు. వీరిలో 20 మంది మృత్యుముఖంలోంచి తప్పించుకోలేకపోయ్యారు. గతించిన వాళ్లల్లో ఎక్కువమంది స్త్రీలూ, శిశువులూ నట. నిన్న ఆదివారంనాడు మరి పదకొండు మంది అన్నాతురులు ఆస్పత్రుల్లోనే ప్రాణాలు విడిచినట్టు విన్నాం. అధికారులు దృష్టిపథంలోకి వచ్చి ఆస్పత్రులకు చేరవేయబడ్డ అనాథులస్థితి యిది. వీరి దృష్టి కందక ఎండిన ఆకులవలె రాలి కిందపడి అజ్ఞాతంగా మరణదేవతను ఆలింగనం చేసుకొన్నవా రెందరున్నారో! కలకత్తా వంటి మహానగరంలో, యిరవై లక్షలకు పైబడిన జనాభాలో ఇట్లా సంభవించడం వింతలోదిగాదు. వీధుల్లో ఏ మూలనో వొక మూల నిర్జీవమానవాకారం కంటబడుతూనే వుంటున్నది. అనుదినమూ ఎక్కడో వొకచోట అనాథ ప్రేత సంస్కారము జరుగుతూనే వుంది. నిరాధారులై వీధులలో పడిపోయిన వాళ్లమూలంగానే నగరములో కలరా వ్యాప్తి అధికమౌతున్నదని కలకత్తా ఆరోగ్య శాఖాధికారిస్థ్ హెచ్చరిస్తున్నాడు. పరహిత వ్రతులు కొందరు అన్నసత్రాలు పెట్టి నిరన్నాన్న ప్రదానం చేస్తున్నప్పటికీ అందరికీ అన్నోదకాలు అందడం లేదు.

బెంగాలు ప్రజలు ఇటీవల దైవోద్దిష్టమైన కష్టపరంపరలకు అనేకానికి లోనైనారు. మిడ్నపూరు వరదల్లో వేలకువేలు నశించారు: నష్టపడ్డారు. కలకత్తాపైన శత్రు బాంబులకు గురి ఐనారు. మొన్న మొన్న దామోదర నది పొంగివచ్చి, ప్రజల ఆస్తిపాస్తులన్నిటిని పొట్టబెట్టుకుంది. ఇవి దైవనిర్మితమైన కష్టాలు. నేడు బెంగాలులో కరవు మూలంగా ప్రజలనుభవిస్తున్న బాధలు అలాంటివి కావు, కేవలమానవ నిర్మితాలు మానవుడి నిర్దాక్షిణ్యంవల్ల, మానవుడి మౌఢ్యంవల్ల, మానవుడి ఔదాసీన్యం వల్లనే ప్రజలకీ కడగండ్లు తప్పని నరిఐనవి. వంగరాష్ట్ర పరిపాలనకు బాధ్యత వహించిన వారు మొదటి నించీ ఒకింత శ్రద్ధ వహించినట్టయితే, సైనికావసరాలతోబాటు ప్రజల అక్కరలను కూడా ఒక కంట వీక్షించినట్టయితే పార్టీ స్వప్రయోజనాలకై పాకులాడక ప్రజాసహకారాన్ని వాంఛించినట్టయితే, నేడీ దుర్భర స్థితి తప్పిపొయ్యేదే. కాని, ఫజలుల్ హక్కు- మంత్రివర్గాన్ని పడగొట్టి, తామే మోపడ పొడుస్తామని మహార్భాటంగా సాటించిన ముస్లిం లీగు మంత్రివర్గం అధికారంలోకి వచ్చింది మొదలు బెంగాలు పరిస్థితులు మరింత అధ్వాన్నమైనవి. హక్కు- మంత్రివర్గం తాను జీయగలిగినంతవరకు చేసి, ఎక్కువచేయటానికి తనకు గల ప్రతిబంధకాలేమిటో ప్రజలకు తెలియచెప్పనైనా చెప్పింది. నజీముద్దీన్ కూటం అధికారుల కనుసన్నలలో మెలగుతూ, ఐరోపియనుల అనుగ్రహాన్ని ఆశిస్తూ ప్రజల కష్టాలను పూర్తిగామరిచింది. ఇట్టి స్థితి బెంగాలు ప్రభుత్వానికే గాదు. భారత ప్రభుత్వానికి కూడా మాయని మచ్చ.

బర్మానుంచి జపానువారు ఇండియావైదండెత్తలేరు

విమానదాడుల ఫలితం

వాషింగటను, ఆగస్టు 22:—

ఇండియాలో నున్న అమెరికను పదియవ విమానదళములో పైమానికుడుగా 14 మాసాలు పనిచేసిన కాప్టెనుకార్కు జాక్సనుగారు అమెరికాకు వెళ్లిరి. అక్కడ అమెరికా యుద్ధశాఖవారికి యీ క్రింది విషయమును నివేదించిరి.

బర్మాలోని జపానువారి గిడ్డంగులమీదను, రైలుమార్గముమీదను మాటిమాటికి అమెరికను విమానాలు బాంబులు వేయుచున్నవి. అందువల్ల జపానువారు ఇండియామీదకు దండయాత్ర సాగించుటకు బర్మాలో సన్నాహములను సాగించుటకు సాధ్యమగుటలేదు. జపానువారి విమానాలు ఇండో చైనాలోని విమానాశ్రయమునుండివచ్చి విమానదాడిచేసి తిరిగి అచటకు చేరుచున్నవి.

రష్యా యుద్ధం:

రష్యను గమనవేగము తగ్గినది

ఖార్కావు తుతండోపతండములుగా జర్మను సేన

మాస్కో, ఆగస్టు 22:—

ఈ వేసవిలో జర్మనుల ఉరవడి నిలువరించి యూక్రేనునుండి స్మాలెన్స్కు ప్రాంతమువరకు ఏకధాటిగా యుద్ధము చేయుచుండిన రష్యనుల గమనవేగము కొన్నిచోట్ల తగ్గిపోయినట్లు కనుపించుచున్నది 50 రోజులుగా జర్మనులను తరుముకొనుచు నుంచుకు పోగలిగిన రష్యనుల వేసవికాలపు విజృంభణముయొక్క బిగువుకొలదిగా సడలినట్లున్నది. యుద్ధరంగములు ఫలానిగీతమీదనున్నవియని గీతగీయుటకు వీలులేదు. తమ సైన్యముయొక్క పార్శ్వభాగములపై శత్రువు తిరుగుదాడులు సాగించుటకు దారి యొసగు స్థలము లచ్చటచ్చట కలవు కనుక అట్టిస్థితి ఏర్పడకుండవాటిని ఆక్రమించుటలో రష్యనులు నిమగ్నులై యున్నారు. యుద్ధములో పాల్గొనుచున్న ఇరువాగ్రుల సైన్యములును సమర్థమైనవి. రష్యనుసైన్యము మొదటనే పరిపూర్ణ సన్నాహములతో బయలుదేరెను. జర్మను సైన్యము క్రొత్త వ్యూహము ప్రకారము అమర్చబడి క్రొత్త సేనల రాకవల్ల బలపరుప బడినది.

ఖార్కావు అంత సుభసాధ్యమంగాలేదు

ఖార్కావును పట్టుకొనుట తేలికపనియని రష్యనులు తలచిరి. కాని ఇప్పటంతసులభముకాదని గ్రహించుచున్నారు. ఆ నగరముచుట్టు కొన్ని ముఖ్యస్థలములలో బడినను జర్మనుల ప్రతిఘటనమింకను చాలా బలీయముగానున్నది. మిగిలియున్న రెండు రైలుమార్గములమీదుగా నగరమునకు జర్మనుసేన విపరీతముగా వచ్చి పడుచున్నవి. నిన్న ఈ క్రొత్తసేనలు యుద్ధము సాగించెను.

ఇంకను ఉత్తరమున బ్రియాన్స్కు నగరమువంకకు నడచు సోవియటు సేన అడవులనుండ పోవలసియున్నది.

బ్రియాన్స్కు స్మాలెన్స్కుల మధ్య స్పాస్ డెమెన్స్కువద్ద శత్రురక్షణలను తొలిచికొనిపోజూచు సోవియటు సైనిక నివహములను వెనుకకు నెట్టివేయుటకు జర్మనులు చాలా భయంకరయుద్ధం సాగించుచున్నారు.

కాలము మించకూడదని రష్యనుల ఆదుర్దా

వేసవికాలము మించిపోకముందు, వర్షాగమమువల్ల రోడ్లు బురదతో నిండి దుర్గమము కాకముందు, యూక్రేనులోను ఉత్తరమునను వీలైనంత ఎక్కువ ప్రదేశమును రాబట్టుకొనుటకు రష్యనులు శ్రమపడుచున్నారు. యూక్రేనులో ఇంకను వేసవి కాలమైనప్పటికిని కొన్నిచోట్ల అకాలవర్షములు కురియుచున్నవి.

రష్యా యుద్ధస్థితికి సంబంధించిన పై విషయములను రాయిటరు ప్రత్యేక విలేఖరి వెల్లడించెను.

సోవియటు ప్రకటన

యుద్ధస్థితినిగూర్చి రష్యాప్రభుత్వంవారీ క్రింది ప్రకటన గావించిరి:—

"ఖార్కావు ప్రదేశమున సోవియటు సేన 30 స్థలములను ఆక్రమించి మూడు నాలుగుమైళ్లు ముందుకువచ్చెను. యూక్రేనులో ఇజియముకు దక్షిణమునను, వారాషిలావ్రాడ్రాడుకు నైరృతిగాను కూడ పోరాటములు బయలుదేరెను. ఇచ్చట శత్రువు ఎన్నిసార్లు తిరుగుదాడులు సాగించెనో అన్నిసార్లును అతనికి పరాభవము జరిగెను.

ఖార్కావుకు పడమర రెండువేలమంది జర్మనులు మృతిపొందిరి. 80 టాంకులు వారివి ధ్వంసమయ్యెను.

స్టాలెన్స్కురంగంలో స్పాస్ డెమెన్స్కుకు నైరృతిగా శత్రువు టాంకు విమానదళముల సహాయంతో యెదురుతిరిగెను కాని సోవియటుసేన అతని సమరోత్సాహమును చెరచివేసుకుమరలించితరుముకొనుచుపోయెను. సుమారు 1½ వేల మంది శత్రుపైనికు లిక్కడ హతులైయుండురు.

నిన్న అన్ని రంగములలోను సుమారు 53 జర్మను విమానములు కూల్చబడెను."

యూక్రేనులో, ముఖ్యముగా ఖార్కావు వద్ద, సోవియటుసేనల దాడులు విమానముల సహాయముతో సాగుచున్నవని జర్మను ప్రకటన తెలియజేసినది.

హెల్సింకీపై సోవియటు విమానదాడి

ఫిన్‌లాండు ముఖ్యపట్టణము హెల్సింకీపైన సోవియటు విమానములు నిన్న రాత్రి బాంబులు వేసెను.

రష్యాలో డెబట్టుసాలే, ఇలో వెయిస్కు యూలలోని జర్మనుల రైళ్ళపై బాంబులు పడినవి. ఖార్కావుకు వైరృతిగా నున్న శత్రుసేనలపైనను సోవియటు విమానములు తమ ప్రతాపము కనబరచెను.

రష్యా రాయబారుల మార్పు

రష్యా వైఖరిలో మార్పుండదు

మాస్కో, ఆగస్టు 22:—

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా బ్రాస్తున్నాడు:— వాషింగ్టన్‌లోనూ లండనులోనూ రాయబారుల విషయంలో రష్యా గావించిన మార్పులు మిత్రమండలి రాజ్యాలతో అదివరకున్న సంబంధంలో రష్యావైఖరి ఏవిధంగానూ మార్పును సూచించదు. రష్యా అదివరకు బ్రిటనుతోనూ అమెరికాతోనూ గావించుకున్న సంధిపత్రాల కెంతమాత్రం భిన్నంగా పోదు. శత్రువును ఓడించటానికిగాని అనంతరం శాంతిస్థాపనకు గాని మిత్రరాజ్యాలతో సహకారం చెయ్యటానికి ఎంతమాత్రం వెనుదియ్యదు. జర్మనీ పతనం రోజురోజుకూ దగ్గరపడుతోంది. పైగా యుద్ధానంతర సమస్యలు చర్చించుకోవలసి ఉంటుంది. అందువల్ల మెయిస్కీ, లిట్వినాఫ్‌ల ఉపజ్ఞ రష్యా ప్రస్తుతం ఆత్యంగా తలచి వారిని దేశానికి తిరిగి పిలిపించుకుంది.

రోము మీద మిత్రవిమానాలు

విమానఘ్నశతఘ్నులను శత్రువు కాల్చలేదు

రోము, ఆగస్టు 22:—

శుక్రవారం ఉదయమున బ్రిటిషు విమానాలు రోమునగరమీద ఎరికి కరపత్రాలు కాగడలు పడవేసినవని ఇటాలియనువార్తా సంఘం ప్రకటించెను. రోమును అరక్షిత నగరమని నిరూపించుటకు విమానఘ్నశతఘ్నులను కాల్చలేదనియు, పోరాట విమానాల ప్రతిఘటన నొసగ వెళ్లలేదనియు ఆవార్తా సంఘము జతపెను.

దక్షిణ ఇటలీ ప్రాంతాలపై బాంబులు

కైరో, ఆగస్టు 22:—

నేపుల్సుకు సమీపమునగల క్యాస్సెల్లో యందలి రైల్వేయార్డులమీదను పొమిగ్లియానో విమానాశ్రయంపైనను అమెరికను విమానాలు దాడిగావించెను.

దక్షిణ ఇటలీలోని రైల్వేమార్గాలపై మిత్రవిమానాలు తమదాడులను సాగించిరి. విల్లాపెరానో, అవెర్సాలందలి రైల్వేలయ్యార్డులపై బాంబులు వేసెను.

జర్మను విమానాశ్రయాలపై బాంబులు

బోమాంటులీవోజర్ అనుచోట జర్మను విమానాశ్రయమును మన విమానాలు నిన్న బాంబుచేసెను.

జర్మను పోరాటవిమానాలు అడ్డగించి పోరునొసగెను. 9 శత్రువిమానాలు ధ్వంసమయ్యెను. మనవిమానాలలో ఒక బాంబరు మి పోరాటవిమానాలు తప్పిపోయెను.

సిసిలీ, ఉత్తరాఫ్రికాలలో అక్షసేనల నష్టం

దాదాపు 5 లక్షలు

లండను, ఆగస్టు 22:—

ఉత్తరాఫ్రికా మిత్రశాఖాలయంనుండి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు.

ఉత్తరాఫ్రికా, సిసిలీలలో అక్షసేనల పరాజయంవల్ల వారికి దాదాపు 5 లక్షల వరకు జనసమ్మర్దం కలిగెను. 1942 నవంబరు 8-వ తేదీని మిత్రపైన్యాలు ఉత్తరాఫ్రికాలో దిగినప్పటినుండి గత ఆగస్టు 10-వ తేదీవరకు అక్షసైన్యంలో చనిపోయినవారు గాయపడ్డవారు తప్పిపోయినవారి సంఖ్య కనీసం 4,80,000 అయియున్నది.

సిసిలీలో అక్షసేనల నష్టంయొక్క పూర్తి లెక్కలు తేలలేదుగాని ద్వీపంలో ఎక్కడ జరిగినను గోరీలు విశేషముగా నందుట చేతను పైదీలమకాములలో వేలకొలది జర్మనులు పట్టుబడియుండుటచేతను శత్రుజననష్టం అపారముగానే యుండునని ఎంచవచ్చును. మెస్సీనా జలసంధిలో మునిగిన వేలకొలది జర్మనులసంఖ్యలు యీ లెక్కలలో ఎన్నటికీ చేరజాలవు. ఆసంఖ్య ఎప్పుడేగాని తెలియనని అనుకొన వీలులేదు.

ఇటలీలో 4 లక్షల జర్మనుసేన

జ్యూరిక్కు, ఆగస్టు 21:—

జ్యూరిక్కులోని రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలియజేయుచున్నాడు.

సుమారు 4 లక్షల జర్మనుసేన నేడు ఇటలీలో చేరియున్నదని స్విజర్లాండులోని డైటాట్ అను పత్రికకు ఇటలీ సరిహద్దులోని ఒక విలేఖరి వ్రాయుచున్నాడు. ఇటలీలో ఎంతమంది జర్మను పైనికులు ఇస్తున్నారో జర్మనీలో అంతేమంది ఇటాలియనులు కార్మికులుగా నేడు పనిచేయుచున్నారు.

నాజీ నాయకుల నిరుత్సాహం

గోబెల్సు చేయుచున్న కొత్త ప్రచారం

స్టాకుహోం, ఆగస్టు 21:—

రూటరు ప్రత్యేకవిలేఖరి స్వీడనునుంచి యిట్లు వ్రాయుచున్నాడు:—

రష్యా యుద్ధరంగములోని పరిస్థితులను మాని జర్మనీలోని నాజీనాయకులు నిరుత్సాహులై విషాదము పొందుచున్నారు. జర్మనీలోని అనేక పట్టణములమీద మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులు వేయుటవల్ల జర్మనులకు నుండెధైర్యము తగ్గిపోవుచున్నది. జర్మనీమీదకు పశ్చిమదిశనుండి మిత్రసేనలు దండెత్తివచ్చుటకు సిద్ధముగా నున్నవనే భయము ప్రజలలో ఎక్కువైనది.

ఈ కారణాలవల్ల ప్రజలకు ధైర్యము చెప్పుటకై జర్మనుప్రభుత్వ ప్రచురణశాఖా మంత్రియగు గోబెల్సు కొత్తరకపు ప్రచారం సాగించాడు.

'కష్టాలకు సిద్ధపడుడు'

ఇదివరలో చర్చిలు ప్రధాని యుపన్యసించిన రీతిగానే నేడు గోబెల్సు అనుకరిస్తు ఉపన్యసిస్తుఉన్నాడు. "రక్తపాతానికి ఒడిగట్టాలి. కంటలేడివెట్టాలి. కష్టాలు అనుభవించాలి. చెమట ఓడ్చి శ్రమపడాలి ఇవన్నీ కొంతకాలంవరకూ మనకు తప్పవు" అంటూ చర్చిలుగారు బ్రిటిషుప్రజలకివరలో ప్రసంగించినవిధంగానే నేడు గోబెల్సు జర్మనుప్రజలకు బోధిస్తున్నాడు. కష్టములు కొడిగట్టి కృషిచేస్తే తప్పకుండా జర్మనీ జయిస్తుందనే ధైర్యవచనాలు చెప్పుచున్నాడు. కాని యీ ధైర్యవచనములను జర్మను ప్రజలు నమ్ముటలేదు. ఇంగ్లాండులోని పట్టణాలమీద జర్మనువిమానాలు జోరుగా బాంబులువేయుచుండిన దినాలలో రష్యనుసేనలను జర్మనుసేనలు సంహరించుచుండిన దినాలలో ఎన్నిధైర్యవచనాలు చెప్పినా జర్మనులు చెవియొగ్గి వినేవారు కాని, ఇప్పుడీ ధైర్యవచనాలు గుణమిచ్చుటలేదని స్టాకుహోంలోని సోమలుడెమోక్రాటను అనువత్రిక వ్రాయుచున్నది.

ఆక్రమిత ఐరోపాలో స్థితిగతులు

నార్వేలో 14 గురు నార్వే పోలీసుల అచటి జర్మను ప్రభుత్వముయొక్క ప్రభుత్వ ప్రమాణము చేయుటకు నిరాకరించిరి. అందువల్ల వారు అరెస్టుచేయబడిరి. వారిగతి ఏమయ్యెనో తెలియుటలేదు ఫ్రెంచివారు మంగళవారంనాటికి తమవద్ద ఉన్న ఆయుధాలను తిరిగి యిచ్చివేయవలెనని ఉత్తరువు చేయబడిరి. బ్రిటిషువారిచే విమానాలనుంచి పడవేయబడిన ఆయుధాలకొన్ని ఫ్రెంచికర్షకులవద్ద ఉన్నవనిన్ని, ప్రశాంతంగా వ్యవసాయం చేసికొని జీవించే ఫ్రెంచిరైతులు తమవద్దఉన్న యీ ఆయుధములను విసర్జించవలె ననియు ఆదేశంగా ఉత్తరువు జారీచేయబడెనట. జెకోస్లోవేకియాలోనికి కాపుదలకొరకై కొత్త జర్మను సేనలు పంపబడెను. చాలా ప్రశస్తమయిన జర్మనుపటాలము అనటికి పంపబడెను జర్మనీలోని అనేక పట్టణాలమీద మిత్రవిమానాలు బాంబులను వేయుటవల్ల ఆ పట్టణములనుండి పారిపోవుచున్న జర్మనులు జెకోస్లోవేకియా చేరుచున్నారు. కాని, కొందరిశిక్షలై వచ్చుచున్న జర్మనులయెడల అచటి జెక్కులు చాలా యీర్ష్యాద్వేషములతో ప్రవర్తించుచున్నారు.

రేషనుకార్డుల పంపకం

మదరాసు, ఆగస్టు 23:—

మదరాసులో బియ్యం రేషనుకార్డుల పంచుట నిన్న ఉదయం ప్రారంభించిరి. మధ్యాహ్నంవరకే చాలామందికి పంచబడెను. రేషను కార్డులతో బాటు వాటి సరుకాణదారులవద్ద రిజిస్టరు చేసుకొనుటకు సూచనలను ఇంగ్లీషులోను అరబంలోను అచ్చువేయించి కార్డులతోపాటు పంపిణీ పెట్టిరి. ప్రతిసరుకాణదారు 500 లకుమించి కార్డులను రిజిస్టరు చేయవీలులేదు. కనుక పృహస్తులు త్వరగా రిజిస్టరు చేసుకొనగోరుచుడిరి. అందరు ఆగస్టు 29 లోగా రిజిస్టరు చేసుకోవాలి.

మతవిధులకు ఎక్కువరేషనులు

చింతాద్రిపేటలో నిన్నసాయంకాలం జరిగిన బహిరంగసభలో కాంగ్రెసుమత కౌన్సిలరులు ఉపన్యసించుచు, బియ్యం రేషనింపగూర్చి కొన్ని ముఖ్యమగు తీర్మానములు గావించిరి.

రెండుసార్లు దంపిన తెల్లబియ్యం సప్లయి చేయాలని, మతవిధులకు శ్రాద్ధాలకు ఎక్కువ రేషనులు యివ్వాలనియు, రుకాణాలు 8 నుండి 12, 4 నుండి 8 గంటలవరకు తెరిచియుంచునట్లు, కాంగ్రెసు మత కౌన్సిలరులందరిని సూపరివైజరు కమిటీ సభ్యులుగ చేర్చుకోవాలనియు ప్రభుత్వం వారిని కోరుచు తీర్మానించబడెను. చిల్లర బియ్యం దుకాణాలు 250 కార్డులకు పైంచి రిజిస్టరు చేసుకోరాదని కోరుచు వేరొక తీర్మానం గావించబడెను.

టి. జి. లక్ష్మణస్వామి మొదల్యార్లు, మున్నగువారు ఉపన్యసించిరి. నగరానికి తగినంత పంటచెఱకు గూడ తెప్పించాలని కోరుచు వేరొక తీర్మానం గావించబడెను.

టెక్సటైలు కంట్రోలు బోర్డు ప్రాతినిధ్యం

చేనేత పరిశ్రమకు ఒక్క ప్రతినిధి మాత్రమే

బెజవాడ, ఆగస్టు 23:—

మద్రాసు రాష్ట్ర చేమగ్గముల నేత పనివాండ్ల సంఘమునకు టెక్సటైలు కంట్రోలు బోర్డులో ఒక్క ప్రతినిధిమాత్రమే ఉన్నాడు. అంతకంటె ఎక్కువమంది ప్రతినిధులు ఆ కంట్రోలు బోర్డులో ఉండుటకు అనుమతింపబడాలము అని ఇండియా గవర్నమెంటువారు మద్రాసురాష్ట్ర చేమగ్గముల నేతపనివాండ్ల సంఘ ప్రధాన కార్యదర్శి యగు రమాకాంతరావుగారికి తెలియజేసిరి.

టెక్సటైలు బోర్డులో మొత్తం మెంబర్లసంఖ్య 25 కంటె మించకూడదని నిర్ణయింపబడెను. అందువల్ల ఎక్కువ ప్రాతినిధ్యమియ్యుటకు వీలులేదు. ఆయా వ్యాపార సంఘములలో జనసంఖ్యాబలమునుబట్టి ప్రతినిధులసంఖ్య నిర్ణయింపబడలేదు.

మదరాసు, ఆగస్టు 23:—

మద్రాసులో మైలాపూరులో నెం. 2/14 టి. యస్. సి. వి. రోయిల్ వీధిలోని అఖిలభారత సాయిసమాజంవారు నేడు మధ్యాహ్నం బీదలకు అన్నదానం చేసిరి. సాయిపూజ, భజన కూడ జరిగినది.

కావలెను

1897 లో స్థాపింపబడి, తక్కువ ప్రీమియంరేట్లకు, పోడిమియైన నిర్వహణం, ఖచ్చితమైన వ్యాల్యుయేషనులకు పేరుగాంచిన ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ తరపున జీతము, అలవెన్సులపైన జిల్లా ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు:

బ్రాంచి సెక్రటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా
లైఫ్ అస్యూరెన్సు కంపెనీ
లిమిటెడ్,
19, రామస్వామి వీధి,
త్యాగరాయనగర్,
మద్రాసు.

హెచ్చరిక

ఇందుమూలకముగా ఎల్లరకు హెచ్చరికచేయుట యేమనగా నాభర్త యున్న కొత్త వెంకట్రామయ్య దస్తావేజును అయిన కొత్త కాశీవిశ్వనాథం అను ఆయన వారిష్టము వచ్చినట్లెల్ల నోట్లుగాని విక్రయములుగాని యితర దస్తావేజులుగాని వ్రాసి తన ఆస్తి చాలాభాగమును నశింపుచేసినాడు. ఈ సందర్భమున ఆయనగారి సన్నిహితులును శ్రేయోభిలాషులును కలసి ఆయనను మందలించి ఆయన తాలూకు నిల్వవున్న యావదాస్తిని ఆయన భార్య అయిన నాకు సంక్రమించునట్లుగా 24-2-43 తేదిన సెటిల్‌మెంటు దస్తావేజును వ్రాయించినారు యిది గ్రహించి కొంతమంది సదరు ఆస్తి కూడా నాకున్నదనియనుకొని దక్కకుండా చేయు నుద్దేశ్యముతో నాపేర వ్రాయబడిన 24-2-43 తేదీ గల దస్తావేజును రిజిష్టరు కానివ్వకుండా చేయదలచి సర్వారావుపేట డిస్ట్రిక్టు మున్సిఫుకోర్టులో వ్యవహరించి కాని త్రికోర్టువారు రిజిస్ట్రేషను నిలుపుటకు వీలుగాదని తీర్మానించగా రిజిష్టరుచేయబడినది ఆకారణమున సదరు కొత్త కాశీవిశ్వనాథంకు యెట్టి ఆస్తియందు హక్కులేవు బాకీలు తీర్చు అధికారము గూడా లేదు మాకుటుంబముమీద నాభర్త కాశీవిశ్వనాథం కొత్త ఆంజనేయులు వగైరాలకు యివ్వవలసిన ప్రామిసరీనోటు డిక్రీబాకీగాక యితరులకు యెట్టి బాకీలులేవు బాకీలు చేయవలసిన అవసరం లేదు కొంతమంది ఆయనను మోసగించి లోగడతారీఖులలో అక్రమముగా పెద్దపెద్ద మొత్తములకు నోటు వ్రాయించుకొనుచున్నట్లుగా నాకు తెలియవచ్చుచున్నది. కావున సదరు కొత్త కాశీవిశ్వనాథంవల్ల నోట్లు వ్రాయించుకొనినగాని ఆయనకు బాకీలు పెట్టినగాని విక్రయములు వగైరా దస్తావేజులు వ్రాయించుకొనినగాని సదరు దస

7 వ జాతీయ పారిశ్రామిక ప్రదర్శనం, గుంటూరు.

(హిందూకాలేజికి ఎదురుగా)

మీ పరిశ్రమలను, ప్రదర్శించుడు, ప్రకటించుడు, పేదరికమున బాధ పడుచున్న ప్రజలకు నేర్పుడు.

స్టాల్సు కొద్దిగా మాత్రమే. యున్నవి. వెంటనే బుక్ చేసికొనుడు.

ఎస్. నూరుద్దీన్,
మానేజింగ్ ప్రొప్రయిటర్.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్, రాజమండ్రి.

ప్రకటన

భేషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియవర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

తావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందా వేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

తల్లి ఆనందము!



నా బిడ్డయొక్క లివర్ వ్యాధి, నివారణ అగుట దుస్సాధ్యమని, అంతా అనుకున్నారు కాని జమ్మిగారి "లివర్ క్యూర్" వల్ల నాబిడ్డశాపాడబడినందులకు వారికి నా కృతజ్ఞతా వందనములు.

జమ్మిగారి **లివర్ క్యూర్** ఇవ్వండి.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
సబ్ ఆఫీసు: కుంభకోణం.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

పాశ్చాత్య వ్యామోహం వదలుకొనవలెను

గాంధి, నెహ్రూ జీవితసందేశాల ననుసరింపవలెను

గుంటూరులో రాష్ట్రజాతీయ విద్యార్థిమహాసభలో అధ్యక్షులు కైటానుగారి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 21:— ప్రథమ ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి మహాసభ ఈ దినము శ్రీ కెవరెండు కైటాన (బెంగుళూరు) గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీమతి భారతీదేవి రంగాగారు సభను ప్రారంభించిరి. సుమారు ఒక వెయ్యివిద్యార్థులు ఈసభలో పాల్గొనిరి. ప్రతినిధులు యితరప్రాంతములనుండికూడ విచ్చేసిరి.

సభకు పూర్వము పెద్దఊరేగింపు జరుపబడెను.

పతాకోత్సవం

తరువాత విద్యార్థి పతాకారోహణము శ్రీయుత భీమేశ్వరరావు, గోదావరిజిల్లా జాతీయ విద్యార్థిమహాసభ కార్యదర్శిచే జరుపబడెను. పతాకోత్సవము జరిపిన తరువాత ఈ జాతీయవిద్యార్థిమహాసభ ఉద్దేశములను గూర్చియు, స్థాపనవిషయములను గూర్చియు వారుముచ్చటించిరి. కమ్యూనిస్టు పార్టీవారు తాము పెడద్రోవ ద్రొక్కబడియే గాక, విద్యార్థులనుకూడా తమమార్గములో త్రోసుకొనివెళ్లి జాతీయ మతభావమును నిర్మూలించుచున్నారనియు నుడివిరి.

శ్రీయుత జె. నాగేశ్వరరావుగారు తమ స్వాగతోపన్యాసము చదివిరి.

సభ జయప్రదముగా జరుగవలెనని శ్రీయుత కే. శ్రీనివాసను (హిందూ) నాన్ని వెంకటేశ్వరరావు(ఆంధ్రప్రభ) హుమాయూన్ కబీరు, భజులుల్ హక్కు (బెంగాలు మాజీ ప్రధానమంత్రి, తదితరులు పంపిన సందేశములు చదువబడెను.

ప్రారంభోపన్యాసము

శ్రీమతి భారతీదేవి రంగాగారు సభను ప్రారంభించుచు విద్యార్థులుజాతీయ భావముతో ఈ సంఘాలు స్థాపించినందుకు సంతసించుచు, భారతీయ స్వాతంత్ర్యమునకు ఈ సంఘాలు పైపోరాటములుగా పనిచేయునని నుడివిరి.

అధ్యక్షుని వ్యవసంగం

తరువాత కెవరెండు కైటాను (బెంగుళూరు) గారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:— యువకులు తమ ఉత్సాహమును సరియైన త్రోవలలో వడిపిన భారతదేశము సర్వతోముఖాభివృద్ధి గాంచగలదు. ఈ జాతీయ విద్యార్థిసంఘాలు భారతదేశమున ఆరు రాష్ట్రములలో స్థాపింపబడినవి. ఆంధ్ర, కేరళ, తమిళనాడులో ఈ జాతీయవిద్యార్థి సంఘాలు చక్కగా పనిచేయుచున్నవి. మైసూరులోకూడా త్వరగా ఈ జాతీయ విద్యార్థిసంఘము స్థాపించబడును. కమ్యూనిస్టుపార్టి వారుకూడా ఈసభలు, సంఘాలు చేయుచున్న పని, సేవ, భావి వారుకూడ తమ ప్రస్తుతవైఖరి మార్చుకొని రాగలరు.

యుద్ధమువలన చాల చిక్కుసమస్యలు యేర్పడినవి. మానవసంఘమునకు చాల సమపరిస్థితులు కలుగచేసినవి. కాని "స్వతంత్ర" మను నినాదము అన్నిప్రదేశములందు మ్రోగినది. స్వతంత్రతయు లేనివారికి స్వతంత్రత మిచ్చుట ధర్మము. ఇంకను భారతదేశము భానిసత్వములో యుండుట శోచనీయము. అట్లాంటిక్ ప్రణాళిక సరిగా కార్యరూపమునకు తీసికొనవలెనన్న భారతదేశము నకు తక్షణమే స్వతంత్రమిచ్చవలెను".

పురాతనము నుండి ప్రపంచమునకు దివ్య జ్యోతివలె వెలుగుచున్న భారతదేశము, తన నాగరకత పల్లతిరిగి సత్యము "అహింసా ధర్మము" (గాంధిగారి సందేశములు) ఇతర దేశములకు ప్రసాదించవలెనని కైటానగారు కోరిరి. గాంధి యుగము యేర్పడినది గాంధిగారి సూత్రముల వల్లనే మానవకోటికి "శాంతి, అభ్యుదయము" ప్రపంచములో చేకూరునని నుడివిరి. విద్యార్థులు భారతీయ నాగరకత పద్ధతులను పూర్తిగా అనుసరించవలెననియు, పాశ్చాత్య నాగరకత వ్యామోహము విసర్జించవలెనని, గాంధి, రవీంద్రనాథు టాగోరు జవ్వారిలాల్ నెహ్రూగారి జీవిత సందేశముల ననుసరించవలెనని కోరిరి. విద్యార్థులు జాతీయభావముతో ప్రవర్తించి, అంతర్జాతీయ విద్యార్థిసంఘమునకు త్రోవ నూపవలెనని కోరిరి.

హిందూపురమున్సిపల్ కమీషనరుపై విశ్వాసరాహిత్య తీర్మానము

హిందూపురము, ఆగస్టు 20:— స్థానికమునిసిపలు కమీషనరు జనాబు హైదరాలీ ఖానుగారిపై 12 మంది పురపాలకసభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రతిపాదిస్తూ సంతకాలుచేసిన యొక మహజరును ఛేర్మెనుగారికి అందజేసినట్లు తెలుస్తున్నది.

ఈ విషయము ఈ నెల 23 వ తేదీ జరుగు ప్రత్యేకసమావేశములో చర్చించెదరనియు తెలుస్తున్నది.

చిత్తూరులో ఆహారసమస్య

కలెక్టరు అధ్యక్షతను వ్యముఖుల సమావేశము

(మా విలేఖరుల వద్దనుండి)

చిత్తూరు, ఆగస్టు 20:— చిత్తూరుజిల్లా ఉద్యోగస్థులును, ప్రత్యేక ఆహ్వానముపై ఉద్యోగస్థులు కానివారలును, ఈ దినము కలెక్టరు బంగళాలో సమావేశమై ప్రకృతము నగరంలో పంచిబెట్టబడుచుండు బియ్యము, రాగులు, మిరపకాయలు, చింతపండు, చక్కెర, మొదలగు ఆహారవస్తువులనుగూర్చియు, మార్కెటులో అమ్మబడుచుండు స్టాండర్డుబట్టలను గూర్చిన్ని చర్చజరిపిరి.

సభకు జిల్లాకలెక్టరు శ్రీ అరుణాచలం ఐ. సి. ఎస్. గారధ్యక్షత వహించిరి.

ఈ సరకుల పంపకం ప్రజలకెంతవరకు సౌకర్యముగ నున్నదియా ఇంతకంటె సరకును అధికంగ ప్రజలకందజేయుటకు వీలున్నదా యను విషయమునంగూర్చి చర్చలు జరిగెను. జిల్లాలోని డిప్యూటీ కలెక్టరు, తాశీల్దార్లు, డిప్యూటీ తాశీల్దార్లు, మున్సిఫు అధికారులు, జిల్లాబోర్డు ప్రసిడెంటు, మునిసిపల్ ఛేర్మెను మొదలగు కొందరు అనధికారులున్ను, జమీందారులున్ను సమావేశమై యుండిరి. సభలో హాజరైన ప్రముఖులలో వనేకులు వారి వారి అభిప్రాయములను తెల్పుచు మాట్లాడిరి.

తీర్మానములు

జిల్లాలో నత్పత్తియగుచుండు ధాన్యాన్ని ఇతరజిల్లాలకు పోనియ్యకూడదనియు, ప్రకృతము రైతులవద్దనుండు ధాన్యములను వారి భోజనఖర్చులకు, వ్యవసాయ ఖర్చులకున్ను, మామూలు కుండునట్లుంచి మిగతా నిలువ ధాన్యమును వారి వద్దనుంచి పుచ్చుకొని ప్రజాసామాన్యమునకు సరసమైన ధరలందజేయుట కేర్పాట్లు చేయవలెననిన్ని యేకగ్రీవంగ తీర్మానించబడెను.

చిత్తూరుజిల్లా బియ్యం రేషనింగు

చిత్తూరు, ఆగస్టు 21:— చిత్తూరుజిల్లాలో సెప్టెంబరుమాసములో బియ్యము రేషన్ చేయబడును. దీనికి గాను జిల్లాకమిటీ ఆహారకమిటీగాకూడ పనిచేయునని తెలియుచున్నది. రేషనింగుకు కావలసిన లెక్కలు తీయుచున్నారు. ఇది యీ నెలలోగ ముగియునని తెలియుచున్నది.

ఈజిల్లాలో మదనపల్లి, పుంగనూరు తాలూకాలలో బియ్యము దొరకుట కష్టముగ నున్నది.

పాలకొండలో బియ్యానికి అగచాట్లు

పాలకొండ, ఆగస్టు 19:— పాలకొండయందు బియ్యము దొరకుట చాల కష్టముగా నున్నది. కో ఆపరేటివ్ స్టోర్సు బియ్యపు విక్రయపు డిపోయందు, ఆ యా డిపార్టుమెంటు ఉద్యోగియుల తరగతి వారిగా నేర్పాటు చేయబడిన ఉద్యోగస్థులకే అధికారుల ఉత్తరవుల ననుసరించి దొరకుట ప్రయాసగా నున్నది. యీడిపోలు సామాన్య ప్రజలకు అసలు లించుట కుపయోగపడుచుండుట లేదు. చాలాదూరము పోయి రూపాయి 1 కి 6 అడ్డలు 7 అడ్డలు వరకు ధాన్యములు బియ్యమును విక్రయించుచుండువారు రూ 1 కి 3 అడ్డలు బియ్యము కొనుగుచున్నారు. రూపాయి 1 కి పుట్టెడైనా అక్కరలేని పిట్టుడుధాన్యము యీ వర్తకులు రూ 1 కి 3 కుంచముల ధాన్యముకొని 5 అడ్డల బియ్యము అమ్ముచున్నారు. చోట్లు రూ 1 కి పస్తుతము పండినది 2 కుంచములు ఊదల 5 కుంచములు యీ రీతిగా దొరకుచున్నవి ప్రభుత్వమువారిచే నియమింపబడిన కంట్రోలు ధరలకు దొరకుచుండుట లేదు.

పాలకొండలో యీ బియ్యము దొరకకపోవుటచే 2, 3, దినములనుండి పంటలు లేక యిబ్బంది పడుచున్నామనెడి వార్తలు వినవచ్చుచున్నవి.

చిల్లరకటువు

చిల్లరమారకమునకు దొరకుట కష్టముగానున్నది. యీ ఆహారవస్తువులు కరవు కంటె చిల్లర కరవునకు ప్రజలు హెచ్చు యిబ్బంది పడుచున్నారు.

యీ వత్సరము ఏటికాలువ భూములు తప్ప వర్షముపై ఆధారపడు భూములు యింతవరకు ఉభాకాలేదు. కొన్ని గ్రామములలో వర్షములులేక త్రాగుటకు నీరుకూడ దొరకుటలేదు. పశువులకూడ ఎండిపోయినవి.

ఆత్మహత్య

సుమారు 15 దినములనుండి తిండిలేక ఆకలిచే బాధపడుచున్న ఒక కుష్టు వ్యాధిగ్రస్తుడు మొన్నటిదినము వెంకటరాజు కోనేరుయందు పడి ఆత్మహత్య గావించుకొనెను. స్థానిక పోలీసువారు పంచాయితీ జరిపిరి.

కృష్ణాజిల్లాలో పంటలస్థితి

వర్షములేక ఎండిపోవుచున్నవి

(మా విలేఖరులవద్దనుండి)

బెజవాడ, ఆగస్టు 20:— ఈ కృష్ణాజిల్లాయందు జులై 5 తేదీ నుండి ఇంతవరకు వర్షములు కురువలేదు. శ్రావణమాసమైనను వేసంగి ఎండలలాగు ఎండలు కాయుచున్నవి. మెట్టపైరులలో పునాసపైరులు గరపసేలలోని మొదళ్లతోసహా ఎండిపోయినవి. రేగడభూములలో వున్న పునాసపైర్లు సగమువర్కు మాడివున్నవి. గన్నవరం మొదలగుచోట్ల కొన్నిభూములలో మంచి నీరులేక వొట్టుపోయినవి. ఇవి ఇట్లుండగా మాగాని పైరులకి కాల్వలలో నీరు వచ్చుచున్నను ఎండలు బాగా కాయుచుండుటచే కాల్వ మెగిభూములకేగాని చివరభూములకి నీరుపోక ఎండిపోవుచున్నవి.

నిడదవోలులో జొన్నలధరనిర్ణయం

నిడదవోలు, ఆగస్టు 19 — డ్రైగ్రైను పర్చేజింగు ఆఫీసరు గారైన పి. ఎతిరాజులుగారు రాజమండ్రినుండి మొన్ననిచ్చటకు వచ్చి, వర్తకులందరివద్ద జొన్నలు శాంపిళ్లు తీసుకొనివెళ్లిరి. తూర్పుగోదావరిజిల్లాలో జొన్నలధర మణుగు 1 కి రు 6-14-6 చొప్పున నిర్ణయించబడినందున, సదరుధర ప్రకారమే ఈ గ్రామవర్తకులకు కూడా నిర్ణయించెదమని చెప్పియున్నారు. లోగడ మార్కెటింగు ఆఫీసరుగారువచ్చి మణుగు 1 కి రు 7-10-0 లు చొ॥న ధరనిర్ణయించిరని వర్తకులు చెప్పిరి.

నెల్లూరునుండి బియ్యపురవాణా ఇబ్బందులు

నెల్లూరు, ఆగస్టు 19:— నెల్లూరుజిల్లాలో భూములు వుండి ఇతర ప్రాంతములలో ఉద్యోగములో ఉన్నవారికి నెల్లూరునుండి బియ్యమును ఉద్యోగస్థలములకు పంపుటకు జిల్లా కలెక్టరువద్ద నుండి పర్మిట్సు వున్నను రైల్వేఅధికారులు దక్షిణమధ్యప్రక్క బుకింగు నిలిపివేసిరి. ఈ పర్మిటు కాలపరిమితి ఒక్కనెల మాత్రమే. జూన్, జులైనెలలోను, ఆగస్టు మాసములో ఈ దినమువరకు నెల్లూరునుండి దక్షిణమధ్యప్రక్క బియ్యమును జిల్లా కలెక్టరుగారి పర్మిట్సు యున్నను గూడ్సు స్టేషనులో తీసుకొనవలసి లేదు.

హిందూపురంలో బియ్యం కొఱత

హిందూపురం, ఆగస్టు 20:— ఈ పురమున బీదలకు ప్రతిరత్యము స్థానిక తాలూకాఫీసువద్ద మాత్రము ఇదివరలో రూ 1 కి 4 సేర్ల బియ్యాన్ని మాత్రము విక్రయిస్తుండేవారు.

ప్రస్తుతము బియ్యము నిలవ తగ్గియున్నందున రూ 1 కి 3½ సేర్లవంతున బెజవాడ బియ్యాన్ని విక్రయిస్తున్నారు.

బెజవాడలో నిర్బంధింపబడినవారి విడుదల

బెజవాడ, ఆగస్టు 20:— ఈ నెల మొదటివారంలో ఇండియా డిఫెన్సు చట్టంక్రింద అరెస్టుచేసి నటువంటి కీ. రాజు సుబ్బారావు, కామినేని వెంకటప్పయ్య, పామిరెడ్డిసుబ్బారెడ్డి, బులుసు విశ్వేశ్వరరావు, కోవెలమూడి వెంకటసుబ్బయ్య, ఏర్నేని సుబ్రహ్మణ్యం, గుళ్లపల్లి రామబ్రహ్మం, సుంకర, సుబ్బారావు, ముద్దాలి వెంకటేశ్వరరావు, గోపరాజు రామచంద్రరావు గార్లును నూజివీడు సబు జైలునుండి మన్నీ అనుమలరామ గోవిందశర్మ, రేబాల బుచ్చిరామయ్య శ్రేష్ఠిగార్లును నందిగామ సబుజైలునుండిన్నీ విడిచిపెట్టబడిరి.

అరెస్టయినవారి విడుదల

నెల్లూరు, ఆగస్టు 19:— ఈ నెల 8 వ తేది రాత్రి అరెస్టుచేయబడిన కాకు సుబ్బరామిరెడ్డి, మల్లూరు వేంకటశేషయ్య, కె. లక్ష్మీనరసింహం, చొక్కా సుబ్బయ్యగార్లను నిన్న విడుదల చేసిరి.

గొల్లప్రోలులో మహిళాసంఘ నిర్మాణం

గొల్లప్రోలు, ఆగస్టు 20:— శ్రీమతి మహీధర సీతాదేవిగారు గొల్లప్రోలులో ఈ నెల 17, 18, 19 తేదీలలో 9 గ్రూపు మీటింగులు జరిపి స్త్రీల సమస్యల గురించి విపులంగా చెప్పెరు. ఆరోగ్యం, శిశుపోషణ, స్త్రీలసాంఘిక, ఆర్థిక హక్కులు, కఱువు కాటకాల కారణాలు నివారణోపాయాలు, జపానుదాడి ప్రమాదం మొదలైన విషయాలు గురించి మాట్లాడి మహిళాసంఘాల ఆవశ్యకత చూపించి, మొత్తము 80 మంది స్త్రీలను సంఘంలో చేర్పించేరు.

గొల్లప్రోలులో 19-8-43 వ తేదీని శ్రీమతి మహీధర సీతాదేవిగారు స్కూలులలో చదువుకొను బాలికలనందరినీ సమావేశపరచి ఒకసంఘాన్ని స్థాపించేరు. 270 బాలికలు సంఘంలో చేరేరు. శ్రీమతి యం. ఉమాంబగారు అర్గనైజరుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రదేశ వార్తలు

ధర్మవరంలో కల్లంగడి వేలములు

ధర్మవరము, ఆగస్టు 21:— నిన్నటిదినము ఈ యూరి తాలూకా ఆఫీసులో ఈ తాలూకా కల్లంగళ్ల వేలము జరిగినది. మొత్తముపై అన్ని అంగళ్లు ఎక్కువ గుత్తకు పాడబడినవి. తాలూకాలో మధురూరి ఈ వేలములవలన 40 వేల పైకము ఎప్పటికంటె అదనం వసూలైనట్లు తెలిసినది.

నిడదవోలు హరిజనవోస్టలు

నిడదవోలు, ఆగస్టు 19:— నిడదవోలు హరిజన హాస్టలు పాలకవర్గసభ శ్రీ రాజావారి శాఖా ఆఫీసులో శ్రీ బుద్ధరాజు ఆంజనేయ రాజుగారి అధ్యక్షతను సమావేశమై, ఈ సంవత్సరము హాస్టలులో 20 మంది పిల్లలను చేర్చుకొని నిర్వహించవలెనని తీర్మానించిరి.

తిరుపతి పురపాలకసంఘము

తిరుపతి, ఆగస్టు 21:— తిరుపతి పురపాలకసంఘ సాధారణ సమావేశము నిన్నటిదినము సాయంత్రము ఉపాధ్యక్షులు శ్రీ కె. అబ్దుల్ మజీద్ అధ్యక్షతక్రింద జరిగెను. యుద్ధపు అలవెన్సు ఉద్యోగులకు యివ్వబడెను. రు. 25,000 డిఫెన్సు సర్టిఫికేట్లు కొనుటకు తీర్మానించబడినది.

తావలి

ఆగస్టు 20:— పొరాణిగలు శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు భాగవత సప్తాహం జరుపుచున్నారు. ఒక యోగీశ్వరుడు కడచిన మూడు నెలలుగ ఈ గ్రామంలోనుండి కొంచేసి గ్రహచికిత్సలు ఉచితంగ గ్రామస్థులకు చేయుచున్నారు.

వాసిలి

ఆగస్టు 17:— నిన్నటిదినం ఈ గ్రామ రైతుసంఘసభ్యులు సమావేశమై శ్రీ రాజా వెంకటశేషయ్యగారిని అధ్యక్షులుగను, రంగం రమణయ్యగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

గుంటూరు

ఆగస్టు 18:— ఆంధ్ర ఇన్సూరెన్సు కార్యదర్శి శ్రీయుత డి. సుబ్రహ్మణ్యము ఎం. ఏ గారు నిన్న సాయంకాలము ఆంధ్ర విశ్వవిద్యాలయ భవనములో వాణిజ్యసంఘమునకు ప్రారంభోపన్యాస మొసంగిరి.

నరసారావుపేట

ఆగస్టు 20:— స్థానికవర్తకులు బత్తుల వెంకటేశ్వర్లుగారు తమతండ్రి లక్ష్మీనరసింహముగారు ఇటీవల స్వర్గస్థులయిన సందర్భమున మొన్నటిదినం సుమారు యేడువేలమంది బీదలకు అన్నదానము చేసిరి.

కువ్వురుపాడు

ఆగస్టు 18:— నిన్నటిదినం ఈ గ్రామ రైతుసంఘసభ్యులు సమావేశమై తలపనేని వీరపనాయుడుగారిని అధ్యక్షులుగను తలపనేని వెంకయ్యగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

శ్రీకాకుళం

ఆగస్టు 18:— మొన్నటి దినమున శ్రీ వెంకటేశ్వర మిల్లువారి యాజమాన్యమునను నిన్నను శ్రీలక్ష్మి రైసుమిల్లువారి యాజమాన్యమునను సుమారు 1500 మంది బీదసాదలకు బిండివంటలతో అన్నదానము చేయబడెను.

బెజవాడ

ఆగస్టు 19:— బెజవాడ పట్టణ విద్యార్థి సంఘ ఎన్నికలు 19 వ తేది గోర్ల రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినవి. మాదల వెంకటేశ్వరరావు ప్రధానకార్యదర్శిగను, ఎ. రామచంద్రరావు, యస్. నాగభూషణగార్లు సహాయకార్యదర్శులుగను, వివిధ విద్యాశాలలనుండి 12 మంది కార్యవర్గసభ్యులు యెన్నుకొనబడిరి.

అత్మకూరు

ఆగస్టు 17:— మొన్నటిదినం జరిగిన ఆత్మకూరుగ్రామ రైతుసంఘ సమావేశంలో దోర్నాడుల రాఘవరెడ్డిగారు అధ్యక్షులుగను రాళ్లపాడుల వెంకయ్యగారు కార్యదర్శిగను వాలిపేటి శంకరరెడ్డి, కుద్దా సుబ్బరామరెడ్డి, చింతలపల్లి వెంకటసుబ్బారెడ్డి, ముద్దాలి పిచ్చయ్యశెట్టి, దయ్యగు మోహినీసాహెబుగార్లు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

రాష్ట్రీయప్రత్తి సంఘము

మదరాసు ప్రభుత్వమువారు ఈ దినమున వారిని రాష్ట్రీయ ప్రత్తి సంఘముగా నియమించిరి:—

వ్యవసాయశాఖ డైరెక్టరు - అధ్యక్షులు, సభ్యులు, పరిశ్రమలశాఖ డైరెక్టరు, ప్రత్తి స్పెషలిస్టు, వర్తక ప్రతినిధులు, యూరోపియను వాణిజ్యసంఘ ప్రతినిధి, భారతీయ వాణిజ్య సంఘముల ప్రతినిధి, ఆంధ్రవాణిజ్య సంఘము ప్రతినిధి, దక్షిణ ఇండియా మిల్లు యజమానుల సంఘ ప్రతినిధి, కాకినాడ ఉత్తర పడమర కోస్తాల ప్రతినిధి, కంబోడియా ప్రత్తిపండే ప్రాంతాల ప్రతినిధి ఒకడు టిన్నవెల్లి ప్రతినిధి, రాష్ట్రీయమార్కెటింగు ఆఫీసరు కార్యదర్శి.

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నెవ్వెంబరునెలలో రాయలసీమ పర్యటనము సల్పుదురు. కడపజిల్లాలో ప్రారంభం. ప్రోగ్రాం త్వరలో వెలువడును.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు సవివరవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

రైటు ఆనరబుల్ మార్క్విస్ ఆఫ్ జెట్ లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్నప్పుడు యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి ఔషధాలయము సందర్శించితిని, వారు ఔషధాలను ఫ్యాక్టరీలో భారీగా తయారు చేయడం చూచి చాలా ఆశ్చర్యపోతిని. మధురబాబు, పురాతన శాస్త్రపద్ధతుల ననుసరించి ప్రశస్తమయిన ఔషధాలను తయారు చేయించుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకౌషధము. గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి దివ్యంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0. అది నీళ్లకువలె తెల్లగా నుండును.

అధ్యక్షు మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఢాకా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధురమోహన్, లాల్ మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

టెలిఫోన్: 4555.

టెలిగ్రాములు: 'Collorium' Lahore.

కంటిపోర

జోధపూర్, భరత్‌పూర్, ఉదయపూర్ సంస్థానాలకు మాజీప్రధానియైన పండిట్ దామోదర్‌దాస్‌గారి కుమారుడు పండిట్ ఎస్. ఎల్. భార్గవ, బారెల్లాగారి ప్రశంసాలేఖలోని భాగములు. "పెరల్ కోలోరియం ఐడ్రాప్సు రిజిష్టర్డును వాడుటవలన ఒక్కమాసంలో నా కంటిపొరలు పోయినవి. దీనిని కనిపెట్టినవారికి నేనెంతో కృతజ్ఞుడను. యిది ప్రపంచంలో తొమ్మిదవ వింత యనినా వుద్దేశ్యము.

పోర, హైపోమ్యోఫియా

సవాయ్ సంస్థాన ప్రధానియైన ఖాన్ బహదూర్ ఫతే-యుల్-ముల్కు హాజరత్ ఆలీఖాన్ సాహెబ్‌గారు యిట్లు వ్రాస్తున్నారు:—"పెరల్ కోలోరియం ఐడ్రాప్సు రిజిష్టర్డు నా కళ్లకు ఆశ్చర్యకరమైన గుణాన్ని కలుగజేసినవి.

ఇటువంటి ప్రశంసా లేఖలు వేలకు వేలున్నవి.

పుట్టు గ్రుడ్డి తప్ప యితర కంటివ్యాధులన్నిటిని కుదుర్చును. డాక్టర్లు నయముకాదని చెప్పిన 375000 నేత్రరోగులకు నయమైనది. దాని సాణ్యతకు, పేరు ప్రతిష్ఠలకు గత 16 సంవత్సరాలనుంచి అది బహుమానాలను పొందుతున్నది. సుప్రసిద్ధ కంటివైద్యులు, హకీంలు, రాజులు, మహారాజులు, నవాబులు దీనిని సిఫార్సు చేయుచున్నారు. మందు వాడే విధానం మందుతో పాటు అన్ని భాషలలోను జతపర్చబడును. వెలలు: ప్రత్యేక పొటెన్సీ రు. 12/12/-
కొంచెం పెద్దది రు. 4/12/- చిన్నది రు. 2/8/-
ప్యాకింగు పోస్టేజి వేరు. నమ్మకమైన కెమిస్టులందరివద్ద దొరకును లేక H (2-81)

Manager, PEARL & CO., (Regd.)
(A. P.) Bungalow No. 9, Abbot Road, LAHORE.

గట్టిపదార్థము జీర్ణముకాదు!

ఈ డయాస్టేస్‌కు, తనకన్న 100 రెట్లు బరువుగల గట్టిపదార్థమును జీర్ణముచేయగల అద్వితీయ శక్తి వున్నది. జీర్ణము పులిసి ఏర్పడిన అజీర్ణమునకు, ప్రేగులయందేర్పడిన దోషముపల్ల కలిగిన అగ్నిమాంద్యమునకు; సగము జీర్ణము అయిన గట్టిపదార్థము ప్రేగులయందు పులియుట వల్ల కలిగిన ప్రేగుల మంటకు ఇది తగిన మందు.

స్టాండర్డ్ ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్

S. P. K.—131G.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో, 114, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

ఆంధ్ర చిత్రకళా ప్రదర్శనం

శ్రీ పుల్లారెడ్డిగారి ఉపన్యాసం

మదరాసు, ఆగష్టు 23:—

ఆంధ్రవిజ్ఞాన సమితివారు రాయపేటలో తమసభాశాలయందు యేర్పాటుచేసిన చిత్రకళా ప్రారంభోత్సవమును ఐ. పుల్లారెడ్డిగారు ఐ. సి. ఎస్. మదరాసు కార్పొరేషను కమిషనరు తెరచిరి. డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారు స్వాగతోపన్యాసము నొసంగిరి.

పుల్లారెడ్డిగారు ఉపన్యసించుచు, చిత్రకళను పక్షపాతంతో చూడరాదనియు సుందరమైన చిత్రమును ఏదేశస్తుడు చిత్రించినను కొనియాడదగ్గదేననియు, మనవాడు చిత్రించాడు కదా యని ఆపటం బాగుండదనియు చెప్పిరి. ఈజిప్టులో పిరమిడులు సృష్టించి అచటి శిల్పులు ప్రపంచకళోద్ధరణకు పాటుబడిరి. కాని అవి చిరస్థాయిగ నుండలేదు. గ్రీసు దేశస్తులు విగ్రహములను చెక్కిరి. ఇటలీ చిత్రలేఖనమునకు ప్రసిద్ధిచెందెను. నేడు భారతీయులు చిత్రకళలను అభివృద్ధిచేయాలి. చిత్రకారులకు శిల్పులకు లేమిలేకుండా ప్రోత్సాహం చేయాలి. ఈతిబాధలు పోతేగాని చిత్రలేఖకుడు శిల్పి తనలోని ప్రజ్ఞంతా బాగా పిల్లడి చేయజాలడు. అని పుల్లారెడ్డిగారు తెలిపిరి.

శ్రీ పుయ్యూరు రాజాగారు మాట్లాడుచూ ఆంధ్రజాతీయతను వికసింపజేయుటకు ఆంధ్రకళలకు ప్రోత్సాహము నివ్వవలెననియూ ఆంధ్రవిజ్ఞానసమితివారు ఏర్పరచిన ప్రదర్శనములవంటి ప్రదర్శనములు అవసరమనియు, ఆంధ్రులు తమ కళలను రంజింపచేసుకొనవలెననియు ఉద్బోధించిరి.

ఎస్. ఎన్. చేమకూర్, ఐ. వెంకట్రావు తదితరులు భారతీయ చిత్రకళగూర్చి ఉపన్యసించిరి. ఎస్. డి. రావు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

ఉదయం 9 మొదలు 12 వరకునూ, సాయంత్రం 4 గంటలు మొదలు 8 గంటల వరకునూ, ప్రదర్శనమును చూడవచ్చుననియు ప్రవేశము ఉచితమనియు ప్రదర్శనాధికారులు తెలుపుచున్నారు.

శ్రీ కృష్ణజయంతి సందర్భమున "కృష్ణుడు—కళాసృష్టి" అనే విషయముపై సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులచే రేపుసాయంకాలము 6 గం॥ విజ్ఞానసమితి భవనమున చర్చ జరుగును.

నజరానా వసూళ్ల ఆపుదల

మదరాసు, ఆగష్టు 23:—

కృష్ణ గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలందు కృష్ణ గోదావరి డెల్టా ఆయకట్టు నందు చేర్పగోరు భూములకు 1352 ఫస్లీలో ఆహారధాన్యం పండించేటట్లయితే నజరానాలు పుచ్చుకోకుండా దరఖాస్తులను మంజూరు చేయవచ్చునని 1942 జూలైలో ప్రభుత్వం వారు ఉత్తరువుచేసి యుండిరి. 1353 ఫస్లీయందుకూడ యీసౌకర్యం ఒసంగబడునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున ఆనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు: బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు: సేలం.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

వైవాహిక సౌఖ్యాన్ని ద్విగుణీకృతంగా అనుభవించటానికి "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" వాడండి

నిరపాయమైనవి. త్వరగా గుణమిచ్చును, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" గొప్ప విలువైన టానికు. అవి నిమిషమాత్రంలో, మంచి జవసత్వాలొసంగును. ఈ మాత్రలు ప్రతిరోజు పుచ్చుకొని వైవాహిక సౌఖ్యాన్ని అనుభవించండి. యువకులైనా, వృద్ధులైనా సరే, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" తృప్తికరంగా గుణమిచ్చును. వెల రు. 10/- పోస్టేజి ప్రత్యేకము మంచి కెమిస్టులందరు అమ్ముతారు.

ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

DOCTORS RECOMMEND BLOOD-VITA FOR ALL RUN-DOWN AND WASTING DISEASES

ADHYAKSHA MATHUR BABU'S MEDICAL RESEARCH LABORATORY P. 33 CENTRAL AVENUE, CAL.

8 ఔ॥ బుడ్డి 1-8 రు. 1-12, 16 ఔ॥ బుడ్డి 1-8 రు. 3-12 చొ॥న అన్నిచోట్ల దొరకును

విదేశాలకు ధాన్యం ఎగుమతి

ఆరోపణలకు ఇండియా ప్రభుత్వ ప్రత్యుత్తరము

న్యూఢిల్లీ, ఆగష్టు 22:—

ఇండియాప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

భారతదేశమునుండియు, ముఖ్యముగా బంగదేశమునుండియు ఆహార ధాన్యములు విస్తారముగా ఎగుమతియగుచున్నవని పత్రికలలో నింకను గావింపబడుచున్న ప్రకటనలకు యెట్టి ఆధారమూలేదని ప్రభుత్వమువారు స్పష్టము చేయగోరుచున్నారు. 1942-43 సం॥లో భారత దేశము నుండి 3,70,000 టన్నుల ఆహారధాన్యములు మాత్రమే ఎగుమతి యయ్యెను. అనగా 1937-38 సం॥లో ఎగుమతియైనదానికంటె 1942-43 సం॥లో 9 లక్షల టన్నులు తక్కువ ఎగుమతి యయ్యెను. 1943 సం॥ ప్రారంభమునుండియు మాసవారీ ఎగుమతి లెక్కలు ఈ దిగువ నొసంగబడినవి.

జనవరిలో 140 టన్నుల గోధుమలు 13,830 టన్నుల బియ్యము వెరసి 13,970 టన్నులు.

ఫిబ్రవరిలో 166 టన్నుల గోధుమలు, 19,058 టన్నుల బియ్యము, వెరసి 19,224 టన్నులు.

మార్చిలో 6 టన్నుల గోధుమలు, 12,612 టన్నుల బియ్యం, వెరసి 12,618 టన్నులు

ఏప్రిలులో 33 టన్నుల గోధుమలు, 7,8 9 టన్నులబియ్యము వెరసి 785 టన్నులు.

మేలో 216 టన్నుల గోధుమలు, 5,479 టన్నుల బియ్యం, వెరసి 5,695 టన్నులు.

జూనులో 20,321 టన్నుల గోధుమలు, 10,166 టన్నుల బియ్యం, వెరసి 30,487 టన్నులు.

జులైలో 283 టన్నుల గోధుమలు, 2,008 టన్నుల బియ్యం, వెరసి 2,291 టన్నులు. ఈ 7 మాసములలో మొత్తము 21,165 టన్నుల గోధుమలు 70,972 టన్నుల బియ్యం, మొత్తం 92,137 టన్నుల ఎగుమతి యయ్యెను.

భారతీయులు విశేషముగానున్న సింహళము, పర్షియనగల్ఫు, ఆఫ్రికాకేవులు, ద్వీపములకు ఈసరుకు ఎగుమతి చేయబడెను.

బెంగాలునుండి ఎగుమతులు

ఈకాలములో బెంగాలునుండి సముద్రముమీద, రైలుమీద దాదాపు 7 వేల టన్నులు ఎగుమతి యయ్యెను ఇందులో భారతదేశము వెలుపలికి ఎగుమతి యైనదిగాక పరుకు దాదాపు 3 వేల టన్నులు. ఈ మూడు వేల టన్నులలో చాలాభాగము జనవరిమాసములో ఎగుమతియయ్యెను. ఈ కాలములో బెంగాలులోనికి 70 వేల టన్నులు దిగుమతి అనుటచే, నికరపుదిగుమతులు 63 వేల టన్నులు.

ఎగుమతి లైసెన్సులు

దేశరక్షణనిబంధనల యందలి 84 నిబంధన ననుసరించి గావింపబడిన ప్రకటనద్వారా లైసెన్సులేకుండ సెవ్వరు భారతదేశం వెలుపలికి ఆహారపదార్థములను ఎగుమతిచేయరాదు. ఆహారశాఖవారు దేశమునందలి ఆహారపరిస్థితులను యెప్పటికప్పుడు పరిశీలించి, జారీచేయు ఉత్తరువులప్రకారము రేవులయందలి ఎగుమతి వ్యాపారకంట్రోలర్లు ఆహారధాన్యములు, చక్కెర, సుగంధద్రవ్యములు, పశుగ్రాసము, పొట్టుకు లైసెన్సు నిచ్చుచున్నారు. 1943 సం॥ జులైలగాయితు సింహళమునకు కొద్ది పప్పుదినుసులు, (ఇవి కంట్రోలుక్రిందికి వచ్చుధాన్యములు కావు) వ్యాపారనౌకలను నడుపువారు భారతీయులకు తప్పని సరిగా కావలసిన కొద్ది ఆహారధాన్యములు తప్ప తక్కిన వాని ఎగుమతి పూర్తిగా ఆపుచేయబడినది. వ్యాపార నౌకలయందలి వారికి పనిసరుకు బహుస్వల్పము. గత 8 మాసములలో కొద్దివందల టన్నులు మాత్రమే విరికై పంపబడెను.

యు. కె. సి. సి. ఎగుమతులు

యు నైటెడ్ కింగ్డము కమర్షియల్ కార్పొరేషను ఎగుమతులు కంట్రోలుకు లోనగుట లేదనియు, ఈ సంస్థ విశేషంగా ఎగుమతి చేయుచున్నదనియు ఆరోపణ గావింపబడుచున్నవి. యు. కె. సి. సి. వారి ఎగుమతుల విషయమై ప్రభుత్వమువారికి సంగతులన్నియు తెలియును. ఈ సంస్థ చేయుచున్న ఎగుమతులన్నియు, వారి లైసెన్సుకు లోబడి జరుగుచున్నవి. ఈసంస్థ గత 12 మాసములలో యెట్టి ఆహారధాన్యములనూ ఎగుమతిచేసి యుండలేదు.

ఆస్ట్రేలియా గోధుమలు

ఈ సంవత్సర ప్రారంభమున ఆస్ట్రేలియా నుండివచ్చిన గోధుమలను భారతదేశము తిరిగి పంపవలసి వచ్చెనను ప్రకటనలుగూడ పత్రికలలో ప్రచురింపబడినవి. ఈ ప్రకటనలలో సత్యమేమియులేదు. ఈ సంవత్సర ప్రారంభమున ఆస్ట్రేలియానుండి వివిధ దేశములకు నౌకలలో గోధుమలు పంపిరి. భారతదేశమునకు గూడ కొన్ని నావలు పంపిరి. మొదట భారతదేశమునకుగాన ఉద్దేశించిన సరుకులో మూడునావల సరుకును యితర ప్రదేశములకు పంపవలెనని తిరువాత ఉత్తరువు జరిగెను. కాని నావలు శీఘ్రముగా ప్రయాణముచేసి, ఆదివరకే భారతదేశము చేరెను. వానిలోని సరుకు పంపకము గూడ జరిగెను. ఈ కారణముచేత, ఈ సరుకు వెళ్లవలసిన తావుల ప్రజలకు చాలా లోటేర్పడకుండ చేయుటకుగాను ఈ సరుకుకు సమముగ సరుకును తిరిగి ఎగుమతిచేయ ఇండియా ప్రభుత్వమువారంగీకరించిరి.

సైన్యములకు కావలసిన ఆహారధాన్యములు

భారతదేశములో పండు ఆహారధాన్యములలో విశేషభాగము సైన్యములకు వినియోగ మగుచున్నదనిగూడ బహిరంగముగా ఆరోపణ గావించుచున్నారు. భారతదేశమునందలి దేశరక్షణ దళములకు సంవత్సరమునకు 5 లక్షల టన్నుల గోధుమలు, 1,44,000 టన్నుల బియ్యము కావలసియున్నదని ఈ సందర్భమున ఇండియాప్రభుత్వమువారు తెలుపగోరుచున్నారు. అనగా పంజాబులో ఒక్క సంవత్సరమున పండు గోధుమలలో 1/8 భాగము, బెంగాలులో ఒక్క సంవత్సరమున పండు బియ్యములో 1/16 భాగము మాత్రమే సైన్యములకు వినియోగ మగుచున్నది. యుద్ధావసరములను బట్టి సైన్యములకు కావలసిన ఆహార ధాన్యములలో కొంతభాగమును ఖండాంతరములకు రవాణాచేయవలసి వచ్చుచో, ఆ మొత్తం పైని తెలుపబడిన కోటాలలో చేరియున్నదని గ్రహింపవలెను.

నూలుకు నిర్ణయించిన గరిష్ఠ ధరలు

చేమగ్గముల పరిశ్రమకు నష్టదాయకం

బెజవాడ, ఆగష్టు 22:—

మద్రాసురాష్ట్రచేమగ్గంల నేతపనివాండ్ల సంఘ ప్రధాన కార్యదర్శి (నిడుబ్రోలు) ఈ కిందిరీతిగా ప్రభుత్వమువారు నిర్ణయించిన నూలు ధరల గరిష్ఠ ప్రమాణములను గన్నంచుచు తమ అభిప్రాయములను వెల్లడించిరి.

నేడు బజారులో ఉన్న నూలు ధరల కంటే హెచ్చురేట్లనే గవర్నమెంటువారు గరిష్ఠ ప్రమాణములగా నిర్ణయించారు. వారు నిర్ణయించిన గరిష్ఠప్రమాణముల కంటె నూటికి 20 వంతు హెచ్చుగా చిల్లర వర్తకులు అమ్మవచ్చు నన్నారు. చేమగ్గముల నేతపనివాండ్ల బాధకములను ప్రజలకు కలిగే బాధకంలను గ్రహించకుండా గవర్నమెంటువారు ఆనిర్ణయమునుచేసిరి. నూలును తయారుచేసే మిల్లు ఆసాములకు, నూలు తయారుచేయుటకు అయ్యే ఖర్చుమీద నూటికి 10 వంతు లాభం ఉండేటట్లుగాను, వర్తకులకు కూడా, నూటికి 10 వంతు లాభం ఉండేటట్లుగాను గవర్నమెంటువారు గరిష్ఠ ప్రమాణములను నూలుధరలకు నిర్ణయించవలెనని కోరుచున్నాను. మార్కెటులో అమలునందున్న ప్రత్తిధరలను బట్టికూడా యీ నూలుధరలను నిర్ణయించలేదు.

చేమగ్గముల నేతపనివాండ్లకు నూలు సరసమైన వెలకు లభించే ఏర్పాటులను గవర్నమెంటువారు చేయవలెను. ఆ రీతిగా చేసినయెడల, దేశంలోని బట్టలకఱవును పోగొట్టుటకు చేమగ్గాల వారుకూడా చాలా సరకు తోడ్పడగలరు.

దేశంలోఉన్న 25 లక్షల చేమగ్గములున్నూ 400 కోట్ల గజముల గుడ్డను ప్రతిసంవత్సరం తయారుచేయుగలవు. గతసంవత్సరం యీ దేశంలోని మిల్లులన్నియు తయారుచేసిన గుడ్డ మొత్తం ప్రమాణంకూడా అంతమాత్రమే. దేశంలోని బట్టల మిల్లులన్నియు, రోజు 1 కి రెండుజట్టుగా పనివాళ్లను నియమించి మిల్లులను పనిచేయించినప్పటికీ పాలుకు 480 కోట్ల గజాల చొప్పున మాత్రమే తయారుచేయగల్గినవి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగష్టు 23:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం పెషిక్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	88-0-0 86-8-0
,, బజారుధర ,,	88-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాపులేదు
ఎక్సుపెల్లర్	164-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	16-0-0
ఆముదము (మిల్ డిలెరరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం	185-0-0 190-0-0

చక్కెర

కాన్పూరు	43-15-8 46-5-0

స్థానిక వార్తలు

ఉద్యోగుల మార్పు

మదరాసు, ఆగష్టు 23:—

మహమ్మదు అమానుద్దీను సాహేబుగారు, గుంటూరు తాశీల్దారు తూ. గోదావరి డిస్ట్రిక్టుకలక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న జె. శివానందంగారు కోయంబతూరుకి మార్చబడిరి.

పి. బి. బాపిరాజుగారు సెలవునుండి రాగానే పశ్చిమగోదావరి కమర్షియల్ టాక్సు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎస్. నీలకంఠనుగారు, యుద్ధప్రచారం అసిస్టెంటు డిరెక్టరు ఆగష్టు 19 నుండి ఇంకో నెల సెలవొసంగబడిరి.

కంపెనీ సర్క్యులర్లు

ఇండియా ప్రభుత్వమువారి అనుమతిపై క్రొత్తగ స్థాపింపబడిన కంపెనీలు తమ సర్క్యులర్లు, ప్రణాళికలు విరివిగ అచ్చు వేయించి పంచుచున్నారు. పేపరు కంట్రోలు ఆర్డరు ప్రకారము వ్యాపారము గూర్చిన ప్రకటనలు క్రొత్తని అచ్చు వేయించి పంచరాదు. కంపెనీ స్థాపించుటకుఇండియా ప్రభుత్వమువారు అనుమతించినను పేపరు కంట్రోలు ఆర్డరు 6 క్లాజు ప్రకారముగల నిషేధము తొలగలేదు. కనుక క్రొత్త కంపెనీల యజమానులు యీ విషయము గమనించి, ఉత్తరువు నుల్లంఘించరాదని మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

ఇండియను ఫైనాన్సు సంఘమువారి గౌరవ విద్యాలయములో (వాణీ విలాసు, దీనదయాళుపీఠి, త్యాగరాయనగరు) 24 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు శ్రీకృష్ణజయంతి ఉత్సవము జరుగును. శ్రీ నాగరాజ భాగవతారు, గాత్రము, వి. నటేశయ్యరు ఫిడేలు, బాలకృష్ణను మృదంగము పాటకచేరి జరుగును.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగష్టు 23:— 1-0 గం.

పవరను 1-కి	(టోకు ధర)	51-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-0-0
పెట్లా బంగారు	(తులం)	72 8-0
గోల్డు మూసా తులము 1-కి		71-12-0
వీసపు వెండి తులము 100-కి	(రెడి)	110-0-0
వెండి తులం 1-కి		1-2 0

రాయలసీమ క్షామనిధి

ఆంధ్రమహాసభ కార్యాలయానికి చేరిన రాయలసీమ క్షామనిధి వసూళ్లు

రాజమండ్రి, ఆగష్టు 20:—

రాజమండ్రి ఆంధ్రమహాసభ కార్యాలయమునకు వచ్చిన విరాళము వివరములు 7 నుండి 20 వ తేదివరకు ఈ దిగువ ప్రకటింపబడినవి:—

చిమిడు ఎస్టేటు జమీందారుగారు	రు. 558-0-0
హుబ్లి ధార్వారు వసూళ్లు శ్రీ ఇ. యం. శాస్త్రిగారి ద్వారా	రు. 191-2-0
శ్రీ బి. యం. తిరునారాయణగారు, రాజమండ్రి.	రు. 20-0-0
విశాఖపట్నం ప్రెయి నింగ స్కూలు విద్యార్థిసంఘ శక్రటరీగారు పంపించినది	రు. 4-14-0
శ్రీ మొగల్లాపు సీతయ్యగారు మూలకల్లంక, రాజమండ్రి తాలూకా	రు. 62-0-0
శ్రీ యస్. పురుషోత్తంగారు ప్రిన్సిపాలు యం. ఆర్. కాలేజివారు వసూలుచేసి పంపినది. కాలేజి హైస్కూలు వుద్యోగస్తులవల్ల	రు. 50-15-0
శ్రీ వి. రామకృష్ణారావుగారు వార్డను ఆంధ్రా యూనివర్సిటీ గుంటూరువారు వసూలుచేసి పంపినది.	రు. 100-0-0
శ్రీ శ్రీ శ్రీ జయపురం మహారాజావారు జయపురం.	రు. 1000-0-0
మొత్తం	రు. 1986-15-0

రాయలసీమ క్షేమనివారణ కమిటీ పర్యటనం

నంద్యాల, ఆగష్టు 23:—

శ్రీ వెన్నేటి సత్యనారాయణ గారిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రమహాసభవారి రాయలసీమ క్షామనివారణ కమిటీ పర్యటనం పూర్తిచేసెను. ఈ కమిటీవారు యీ క్రింది రీతిగా ప్రకటన చేశారు.

రాయలసీమ జిల్లాలో ధాన్యం ధరలు విపరీతంగా ఉన్నాయి. వెలయిచ్చినా సరకుదొరకడం లేదు. అందువల్ల ఇచటిప్రజలకు వస్త్రములను, ఆహారధాన్యములను సప్లయిచేయవలసియున్నది.

సురాజమల్స్ వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.



దీర్ఘకాలము ఉపయోగింపదగిన

"హెచ్. ఎం. వి." హెఫిడెలిటి సూదులు

● ఒక సూదిచేత పెక్కు రికార్డులను పాడించనగును. 10 సూదులు గల పాకెట్ 1-కి వెల రూ. 2/4/-

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిసెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	చెల్లించిన మూలధనం	రు 1,68,13,200
దండాచేసిన మూలధనం	రు 3,36,26,400	నిధ్యు తదితర నిధులు	రు 1,48,32,000

ది 30-6-43 వరకు డిపాజిట్టు మొత్తం రూ. 72,27,68,300

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, పేటఫీసులు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్. సి. కాప్టన్, జి. పి.

దక్షిణ యిండియాలోని బ్రాంచీలు:—ఆకోనె, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కాచ్చిన్, కోయంబతూరు, డోన్ (స్టేషనాదలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్‌పట్టి, కర్నూలు, మధురాను, మదురై, నంద్యాల, కాలికట్, పాల్లక్చి, సేలం, తిరుప్పూరు, త్రిచూరు, తూత్తుకుడి, ఉదమలపేట, విరుధునగర్, తిరునల్వేలి, కడప.

లండన్ ఏజంట్లు:—మెసర్సు. బార్క్లేస్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు. మిడిలాండ్ బ్యాంక్ లిమిటెడ్.

న్యూయార్కు ఏజంట్లు:—ది గ్యారంటీ ట్రస్టు కంపెనీ ఆఫ్ న్యూయార్కు.

అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును. మరకులకువాని తెలిసికొనుడు.

పునర్యౌవనం పొందేదెట్లా?



రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించునన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తికాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.

నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు: అప్పా అండ్ కో, చైనాబజారు, మద్రాసు.

GRIMAULT's CIGARETTES

గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.

SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.

CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.